


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

బుధవారం , 18 జూన్ 2025

పేజీలు 14


పరిగి పోలీసులకు దొంగల సవాల్




# పట్టుకోండి చూద్దాం!

## రేయి పగలు తేడా లేకుండా వరుస దొంగతనాలు

- స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దొంగలు
- నిద్రావస్థలో జిల్లా పోలీస్ యంత్రాంగం
- ఇంటి దొంగల సహకారంపై అనుమానాలు

శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టునా అన్నట్లుగా ఇంటి దొంగలైన ఆ ఖాకిల సహకారం లేనిదే వరుస దొంగతనాలు సాధ్యమేనా అంటున్నారు స్థానిక పరిగి మండల వాసులు. ఒకరోజు కాదు రెండు రోజులు కాదు వరుసగా ప్రతిరోజు ఏదో ఒకచోట ఆ షాపు.. ఈ ఇల్లు అన్న తేడా లేకుండా తగ్గేదేలే పట్టుకోండి చూద్దాం అంటూ జిల్లా పోలీసులకే సవాల్ విసురుతున్నారు దోపిడీ దొంగలు.



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** స్థానిక మండలంలో రేయి పగలు అనే తేడా లేకుండా వరుస దొంగతనాలు జరుగుతూ ఉండడంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. అలా అని ప్రజల మానప్రాణాలు కాపాడాల్సిన స్థానిక కొందరు ఉన్నత పోలీసు అధికారులు ఏమైనా బిజీ బిజీగా ఉన్నారా అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా స్టేషన్ పరిధిలోనే సివిల్ మ్యాటర్లలో తలమునిగి అక్రమ కాసుల కోసం దుప్పటి పంచాయతీలకు కూడా స్టేషన్ తలుపులు బార్లా తెరిచారని స్థానిక ప్రజలే తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. తమ బాధలు ఎవరితో చెప్పుకోవాలో తమ మానప్రాణాలను

04



# సూపర్ అట్టర్ ఫ్లాప్

- పనిచేయని లిఫ్టులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- నరకయాతన పడుతున్న రోగులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూటమి ప్రభుత్వ హయాంలో అట్టర్ ఫ్లాప్ గా మారింది. అక్కడికి వచ్చే రోగులకు నరకయా తన ను అధికారులు చూపుతున్నారు. కనీస కనికరం లేని అధికార యంత్రాంగం ఆసుపత్రి కి వచ్చే రోగులకు లిఫ్టులు అందుబాటులో ఉంచాలని ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఆసుపత్రి పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కేవలం నామమాత్రపు మాత్రమే సూపర్ గా మారింది. గత కొన్ని నెలల నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో లిఫ్టులు పని చేయకుండా పోయిన కనీస కనికరం లేని అధికార యంత్రాంగం వాటిని మరమ్మతు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.

మిగతా 2లో



## బెలుగుప్ప శ్రీ ఎర్రితాత దేవాలయంలో హుండీ ఆదాయం లెక్కింపు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత దేవాలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో అవధూత శ్రీ ఎర్రితాత సేవ కార్యకర్తలు మల్లికా ర్జున, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈశ్వరప్ప, పర్వతన్న, ఉపాధ్యాయులు వేణుగోపాల్ స్వామి, అనిల్ కుమార్, రామలింగ, మారన్న, వెంకటేష్ తదితరు లు పాల్గొని శ్రీ ఎర్రితాత హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.89,780లు (ఎనభై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు) ఆదాయ ము వచ్చింది. శ్రీ ఎర్రి తాత మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలకు రూ.51,780లు ఖర్చుయిం దని ఎర్రితాత సేవకులు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అర్చకులు శంకరన్న, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కూ'భేర్'.. ఇచ్చేసుకో కట్టేసుకో!!

- కలెక్షన్ కింగ్‌గా కార్యదర్శిపై ఆరోపణలు
- నిబంధనల విరుద్ధంగా కుప్పలు తెప్పలుగా భవన నిర్మాణాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపోట్లు
- జిల్లా అధికారులు ఇటువైపు దృష్టి పెట్టాలంటున్న స్థానికులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఒకలా అనుమతి తీసుకొని మరోలా నిర్మాణాలు చేపట్టడం ఒక ఎత్తైతే, కొన్ని భవన నిర్మాణాల నుండి ప్రభుత్వానికి రూ. లక్షల్లో రావాల్సిన పన్నులను సైతం కొందరు పంచాయతీ కార్యదర్శులు దిగ మింగుతూ కొసర కాదు అసలుకే ఎసరెట్టారని తెలిసింది. "మేజర్ న్యూస్" ఈ కథనంలో పొందపరచిన ఆ భవంతులను ఒకసారి చూస్తే ఎవరికైనా దిమ్మతిరిగి బొమ్మ కనపడాల్సిందే.

04




పంచాయతీ కార్యాలయం ఫైల్ ఫోటో...




## యోగాంధ్ర కార్యక్రమంను జయప్రదం చేయండి



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ కేంద్రంలో శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండులో నేడు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈకార్యక్రమం ముఖ్య అతిథిగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరు కానున్నారు.యోగాంధ్ర జరుగు ప్రదేశంను రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ, ఏంపీడీఓ భాస్కర్, ఏఓ నాగభూషణ రెడ్డి,ఏంఈఓ నరసింహారాజు, ఏపియం ఈశ్వరయ్య, స్వచ్ఛభారత్ అనిల్ కుమార్ , ఉపాధిహామి సిబ్బంది మహేష్ యాదవ్, సురేష్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, పలుశాఖల సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు.

## నూతన తహశీల్దార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన వీఆర్ఏలు



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల నూతన తహశీల్దార్ శేషారెడ్డిని మండల వీఆర్ఏలు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నూతన తహశీల్దార్ ని శాలువాతో సన్మానించి పూలహారంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ అనంతపురం జిల్లా అధ్యక్షులు ఓబులేష్, ధనుంజయ, శ్రీనివాసులు, వెంకటేష్, నాగరాజు, రామాంజ నేయులు, ఖాజాబీ, నాగరత్న, అరుణ్, మౌళాలి, ఉల్లికల్లు ఓబులేష్ ,నల్లప్ప , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మగట్ట ఎమ్మార్వోగా రజాక్ వలి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట తహసిల్దార్ గా రజాక్ వలి మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టా రు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న తాసిల్దార్ కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడు తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరిస్తామ న్నారు. మండలంలో అభివృద్ధి చేయుటకు ప్రజలు, సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని ఆయనకోరారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ శ్రీనివాసులు బదిలీపై పెద్దవడుగూరు వెళ్లగా, తాడిపత్రిలో పనిచేస్తున్న రజాక్ వలి ఇక్కడ విధుల్లో చేరారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తికి సత్కారం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఇంటర్ విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన కల్పించడంతో పాటు, జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కొత్తగా బాధ్యతలు తీసుకున్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తిని స్థానిక జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కృష్ణమూర్తిని శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు తల్లికి వందనం పథకంతో పాటు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తోందని, వాటి నిర్వహణ సక్రమంగా ఉండేలా తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా కళాశాలలో విద్యాబోధనకు తన వంతు కృషి చేస్తానని ప్రిన్సిపల్ కృష్ణమూర్తి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షులు సోమశేఖర్, సెక్రటరీ రాజేష్, సభ్యులు మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ అట్టర్ ఫ్లాప్

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారులు తమ అధికారాన్ని చలాయించడం కోసం మాత్రమే వాటిని వినియోగించుకుంటున్నారు. ఆసుపత్రికి ఉమ్మడి జిల్లాతో పాటుగా ఇతర జిల్లాల నుంచి రోగులు వస్తుంటారు. ఆసుపత్రిలో మొత్తం నాలుగు ఫ్లోర్లు అందుబాటులో ఉండగా, కీలకమైన వ్యాధులకు సంబంధించి పై ఫ్లోర్లలో వైద్య సేవలు అందిస్తున్న నేపథ్యంలో ఆయా ఫ్లోర్లకు వెళ్లాలంటే వారికి నరకయాతన కనిపిస్తోంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఒకవైపు సిబ్బంది కొరత పెద్ద సంఖ్యలో ఉండగా, మరోవైపు అధికారుల నిర్లక్ష్యం నేపథ్యంలో కనీసం వసతుల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. కేవలం ప్రగల్భాలు పలకడానికి మాత్రమే వారు తమ మేధస్సును వినియోగించుకొని తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఇటు ప్రభుత్వాన్ని అటు ప్రజాప్రతినిధులను బురిడీ కొట్టించడంలో నిశ్నాతులుగా మారారు. అధికార యంత్రాంగానికి సైతం తప్పుడు నివేదికలతో వ్యవహారాలను చెక్కబెడుతూ కాలం గడిపేస్తున్నారు. పాపం ఆసుపత్రికి వచ్చే రోగులకు వారు పడుతున్న అనేక ఇబ్బందులను ఎవరికి తెలియజేయాలో అర్థం కాని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. కనీసం వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు మరమ్మతులను చేయించాలనే బాధ్యతను కూడా అధికార యంత్రాంగం పూర్తిగా విస్మరించారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవతో వాటికి మరమ్మతు చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీసం తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని రోగులు కోరుతున్నారు.

## యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం

**బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమం**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల రోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం ను రాష్ట్ర మొత్తం ఘనంగా నిర్వహిస్తున్నారు. యోగ కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు వెంకట్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగాంధ్ర కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ యోగ ఒత్తిడి ఉపశమమునకు ఉపయోగపడుతుందని, భారతదేశ వారసత్వ సంపద యోగా అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రపంచంలోని 175 దేశాలు అత్యంత ఘనంగా ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోబోతుందని, కావున విద్యార్థులు యోగ కార్యక్రమం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని, జ్ఞాపకశక్తి మెరుగుపడి చదువులో ఉత్తీర్ణత సాధిస్తారని, విద్యార్థుల యోగ చేస్తే అనారోగ్యకి గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని, విద్యార్థులు ఉదయం అరగంటసేపు శరీరాన్ని యోగవైపు మళ్ళించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులచే వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, గోవిందరెడ్డి, రామ్మూర్తి, రమేష్ నాయక్, వెంకటనారాయణ, నాగరాజు, సంజీవ్ కుమార్, జయలక్ష్మి, సుచరిత, వనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

### టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం , మేజర్ న్యూస్: "తల్లికి వందనం" పై వైకాపా చేస్తున్న దుష్ప్రచా రాన్ని తిప్పికొట్టాలని టిడిపి శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. "తల్లికి వంద నం" కార్యక్రమం ద్వారా పేద పిల్లల చదు వులకు ప్రభుత్వము ఆర్థిక భరోసా ఇస్తోం దని రాయదుర్గం ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఈ బృహత్తరమైన పథకంతో లక్షలాది మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు చలవతో ఆర్థిక సాయం అందుతుండటం పట్ల తల్లుల్లో ఆనం దం వెల్లివిరుస్తోందన్నారు. తల్లికి వందనం పథకం "న భూతో.. న భవిష్య త్" అని ఆనందం వ్యక్తపరిచారు. లబ్ధిదారులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆనందం వ్యక్తపరుస్తున్నారన్నారు. ఐతే వైకాపా మాత్రం దుష్ప్రచారం చేస్తూ.. సాక్షి సొంత మీడియాలో అబద్ధాలు వల్లె వేస్తోందని ఆగ్రహం వ్యక్తపరిచారు. తప్పుడు ప్రచారంతో నానాయాగి చేస్తూ వివాదాస్పదం చేయాలనే వైకాపా ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల ఆనందంతో పాలు పంచుకొంటామని తెలిపారు. ప్రజలు మెచ్చిన పథకాన్ని వీలైతే అభినందించాలని లేదా మౌనంగా ఉండాలని పేర్కొన్నారు. జగన్ పాల నలో ఆగిపోయిన అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం లో తిరిగి ప్రారంభమైందని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను ఆపివేయగా 68 కార్యక్రమాలను తిరిగి ప్రారంభించినట్లు వివరించారు. "అమ్మ ఒడి" పేరుతో ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తానన్న హామీని జగన్ నీరుగార్చారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు , మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు , పొరాళు పురుషోత్తం ,యువనాయకుడు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

### పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి అవగాహన కల్పించారు. పట్టణంలోని 11వ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని నిర్వహించారు. 3ఏళు పైబడిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న పిల్లల్ని ప్రదర్శనగా తీసుకెళ్లి ప్రాథమిక పాఠశాలలో ప్రవేశం కల్పించారు. గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలకు వెళ్లిన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, ఏ సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని, చదివించే విధంగా తల్లిదండ్రులు టీచర్లను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో విద్యా బోధన మెరుగ్గా ఉంటుందని, తమ పిల్లలను అక్కడే చదివించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, సావిత్రమ్మ, నసీమా నయుమ్, రేణుకమ్మ, నాగమణి, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేరు శనగ కాయలు పరిశీలించిన

### మండల టిడిపి నాయకులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం లోని గోదాం లో వేరు శనగ కాయల ను మంగళవారం మండల టిడిపి నాయకులు పరిశీలించారు. కుడేరు మండల స్వశక్తి రైతు సంగం ఆధ్వర్యంలో 11 గ్రామాలలోని రైతు సంఘము సభ్యయులకి విశిష్ట1694 రకాని ఇవ్వడానికి బయ్ బాక్ అగ్రిమెంట్ ద్వార ఇవ్వడానికి సంగం వారు వేరుశనగ కాయలు గోడౌన్ కి తెపించడం జరిగింది. రైతు సంగం సీఈఓ నిర్మల రెడ్డి గారు రైతులకు వేరుశనగ కాయలను చూపించి ఇవ్వడానికి రైతులను గొడౌన్ దగ్గరికి 11 గ్రామాల సభ్యులని పిలిపించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల టీడీపి నాయకులు జయప్రకాష్ గౌడ్.మాజీ సర్పంచ్ ప్రసాద్ పుట్టా.నరేష్.బాట వెంకటేష్. బొమ్మయ్య.కొర్రకోడు రామాంజనేయులు.ఎద్దుల సుధాకర్.గొల్ల వెంకటేష్.అరవకూరు గ్రామ టీడీపి అధ్యక్షుడు బంది శ్రీరాములు. నాగన్న.కురుబ శ్రీనివాసులు. పూజారి నాగరాజు. సుబ్బారాయుడు. రామకృష్ణ. క్రిష్టప్ప. గొర్రెల నరేష్, దనుజయ తదితరులు పాల్గొన్నారు.

## ఫారం ఫౌండ్ పనులను పరిశీలించిన

### ఎంపీడీవో కుల్లాయి స్వామి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీకి సంబంధించిన నాగిరెడ్డిపల్లి హబిటేషన్ నందు ఉపాధి హామీ పనికి సంబంధించి రైతు పొలంలో నిర్మిస్తు న్న ఫారం పాండును మంగళవారం కూడేరు ఎంపీడీవో కుళ్లాయి స్వామి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తిగల రైతులు తమ పొలాలలో ఫారం పాండ్లు ఎన్ఆర్ఈజీఎస్ పథకము కింద ఉచితముగా త్రవ్వించబడును దీనివలన రైతులకు తమ పొలములలో నీటి లభ్యత చేకూరును వర్షాకాలం అప్పుడు వృధా నీరు పోకుండా రైతులకు ఉపయోగము కాబట్టి ఎక్కువ మంది రైతులు ఈ సదవకాశము ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి ,ఏపీవో పోలేరయ్య ఈసీ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పేరు గొప్ప...ఊరు దిబ్బ..సిక్స్ వే రహదారితో కళతప్పిన శింగనమల..!

## ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా....

## అమలు కానీ జిల్లా కలెక్టర్ హామీలు....!

## కనీసం స్పందించని ప్రజా ప్రతినిధులు...!

శింగనమల, మేజర్ న్యూస్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ బెంగుళూరు నేషనల్ హైవే నుండి తాడిపత్రి వరకు నిర్మిస్తున్న సిక్స్ వే రహదారిలో చిన్న గ్రామాలైన రోటరీపురం, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు, సీ.బండమీదపల్లి, పెరవలి తదితర గ్రామాలకు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అయితే శింగనమల క్రాస్ వద్ద ఫ్లైఓవర్ కానీ కనీసం చిన్నపాటి బ్రిడ్జి కానీ ఏర్పాటు చేయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శింగనమల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మేమేమి చేశాం పాపం, మేమేమి చేశాం నేరం అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో శింగనమలకు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందనంలా మారింది శింగనమల పరిస్థితి. ఏన్నోసార్లుశింగనమల మండల ప్రజలు రహదారి సమస్య పరిష్కరించాలని రహదారిపై ధర్నాలు కూడా చేశారు. శింగనమలకు గల్లీ నుండి ఢిల్లీ వరకు రాజికీయంగా మంచి పేరు ప్రఖ్యాతలు వున్నాయి.అయితే సిక్స్ వే రహదారి శింగనమల మండలంనకు ఓక శనీలాగా దాపురించిందని మండల వాసులు వాపోతున్నారు. గతంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించక పోవడం పై ప్రజలలో సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. శింగనమల మండలంలో సిక్స్ వే రహదారి వచ్చిందనే సంతోషంకంటే తమ గ్రామాలకు పూర్వ వైభవం తగ్గిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీసం శింగనమల నియోజకవర్గ కేంద్రం నుండి అనంతపురం పోవాలంటే శింగనమల క్రాసులో ఏలా పోవాలో కూడా తెలియని పరిస్థితి.శింగనమల నుండి అనంతపురం పోవాలంటే ఓక కిలోమీటర్ దూరంలోని శివపురం వద్దకు వెళ్ళి వెనక్కి తిరిగి పోవాల్సిన పరిస్దితి ఏర్పడింది.తాడిపత్రి నుండి శింగనమలకు రావాలంటే కొర్రపాడు బ్రిడ్జి నుండి రావాలి లేదా శివపురం పెద్దమ్మ గుడి వద్ద ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దాటుకుని రావాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ఫ్లైఓవర్ లేనట్లేనా.....** శింగనమల క్రాసులో సిక్స్ వే రహదారిలో ప్రధాన రహదారి దాటుకోవడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రధాన సమస్య వచ్చింది. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించి వుంటే శింగనమల మండల వాసులకు ఈ కష్టాలు వచ్చేవి కావు.శింగనమల నుండి అనంతపురం పోవాలన్నా,తాడిపత్రి నుండి శింగనమలకు రావాలన్నా బ్రిడ్జి ఏర్పాటు చేసి వుంటే ఏటువంటి సమస్య వచ్చి వుండేది కాదు.ఫ్లైఓవర్ ఏర్పాటు చేయకపోవడం బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రజలతో పాటు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చిన్న చిన్న గ్రామాలకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు కానీ శింగనమలకు ఏందుకు ఏర్పాటు చేయలేదో అర్థం కావడం లేదని మండల వాసులు తెలియజేస్తున్నారు.

**అమలు కానీ జిల్లా కలెక్టర్ హామీ... :** అనంతపురం జిల్లా కలెక్టర్ శింగనమలలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించినప్పుడు శింగనమల రహదారి నుండి సిక్స్ వే రహదారిలోకి పోవడానికి కనీసం బ్రిడ్జి నిర్మించాలని పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. అప్పటికి స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రహదారాని స్వయంగా పరిశీలించి సమస్యను తొందరగా పరిష్కరిస్తామని ప్రజలకు హామినిచ్చారు. అయితే 6 నెలలు గడుస్తున్న అటువంటి చర్యలేమి చేపట్టక పోవడంతో జిల్లా కలెక్టర్ శింగనమల ప్రజలకు ఇచ్చిన హామీని మరిచిపోయారా అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజా ప్రతినిధులైనా స్పందించాలి...** ప్రజా ప్రతినిధులైనా వెంటనే స్పందించి సిక్స్ వే పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రతిరోజు కూడా శింగనమల నుండి అనంతపురం పోవాలంటే ఓక కిలోమీటర్ శివపురంనకు పోయి రావాల్సిన పరిస్థితి ఏర్పడిం ది. సిక్స్ వే రహదారి దాటుకుంటండగా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనా లు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంత పురం ఏంపీ అంబికా లక్ష్మి నారాయణ మీరైనా స్పందించి శింగనమల నియో జకవర్గం కేంద్రంనకు ప్రధానరహదారిసమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# శ్రీ నెట్టికంటూని ఆలయ హుండీ లెక్కింపు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండ లం కసాపురం గ్రామంలో శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో కార్యనిర్వహణా ధికారిణి ఉప కమీషనర్ కె వాణి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాకారం యందు నిర్వహించిన ఉభయ ఆలయముల హుండీ లెక్కింపు యందు 83 రోజులకు భక్తులు సమర్పించిన కానుకల వివరములు ఆలయా లు రూ.8139461లు, అన్న ప్రసాదం రూ.44173లు మొత్తం రూ.8183 634లు. అదేవిధంగా గోల్డ్ 000-014-100 లు, వెండి 002-960-000లు, విదేశీ కరెన్సీ యుఎస్ ఏ 10 డాలర్-1నెంబర్. ఈ హుండీ లెక్కిం పునకు దేవస్థానం అనువంశిక ధర్మకర్త కె సుగుణమ్మ, అనంతపురం జిల్లా దేవాదాయ ధర్మదా య శాఖ, సహాయ కమీషనర్ సిఎన్ తిరుమల రెడ్డి, సహాయ కార్యనిర్వాహ ణాధికారి ఓంకారం వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు పి. వెంకటేశులు, ఆలయ ఇన్స్పెక్టర్లు రాఘవేంద్ర, సీతారాముడు, ఆలయ సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, పల్లకి సిబ్బంది, స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తెలంగాణ, కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల వివిధ జిల్లాల నుండి వచ్చిన వివిధ సేవా సంస్థల సేవకులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులు పాటిస్తే

# రైతులకు మేలైన దిగుబడి

### ఆమిద్యాల, మోపిడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి, అవసరమైన మోతాదులో ఎరువులు, పురుగుమందులు వాడితే మేలైన దిగు బడితోపాటు రైతులకు వ్యవసాయం లాభసా టిగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మండల పరిధిలోని ఆమిద్యాల, మోపిడి గ్రామాల్లో మంగళవారం ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను సమావేశపరిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, సబ్సిడీ యంత్ర పరికరాల పంపి ణీ, రాయితీ వేరుశనగ విత్తనం పట్ల అవగాహన కల్పించారు. వేరుశనగ, కంది పంటల్లో వచ్చే చీడపీడలు, తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులు రైతులకు వివరించారు. రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో వేరుశనగ పొలాలను సందర్శించారు. వేరుశనగ పంటకు శనగ పచ్చ పురుగు, పచ్చ దోమ సోకినట్లు గుర్తించి, పిచికారి చేయాలని సూచించారు. తెగులు నివారణకు కార్బన్డిజం ప్లస్ మాన్కో జబ్ మందును రెండు గ్రాములు ఒక లీటర్ చొప్పున పిచికారి చేస్తే మేలని రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాల పరిమళ, ఎంపీఈఓ శ్యామల గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పిల్లలు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి



**గుత్తి, మేజర్ న్యూస్ :** పిల్లలు విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని మంగళవారం గుత్తి ఆర్ యస్ లోని బాలికల పాఠశాల నందు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థుల కిట్లు పంపిణీ కార్యాక్రమం నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు అదేశాల మేరకు అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హజరై విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఏడాది అయిందన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామి అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేసి చేస్తున్నారన్నారు. ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికి తల్లికివందనం నగదును జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దక్కుతుందన్నారు. వీటితో పాటు రైతులకు అన్నదాత సుఖీభవతో మిగిలిన పథకాలు అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు యంకే చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్ నాయకులు ప్రతాప్, లాయర్ సోము, రమేష్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డ పాలెం, బంకమట్టి వీధి, పెద్దమ్మ గుడి వీధి, ఓం శాంతి నగర్ ప్రాంతాలలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు.పర్యటనలో భాగంగా ప్రజలను పలకరిస్తూ మంచి,చెడుల ను అడిగి తెలుసుకున్నారు. అలాగే వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనిలో హై వోల్టేజ్ తో లక్షల ఆస్తి నష్టం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్లు పట్టణంలోని ఇందిరమ్మ కాలనిలో హై ఓల్టేజ్ కారణంగా భారీ ఎత్తున స్థానిక వాసుల గృహపకరణలు కాలి బూడిద పాలయ్యాయి. గత కొన్నాళ్లుగా విద్యుత్ శాఖ ఎల్ఏం కు హై లో ఓల్టేజ్ సమస్య సరి చేయాలని వీధి వాసులు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకో లేదని బాధితులు తెలిపారు. సోమవారము ఉదయం 10 గంటలకు కరెంట్ సప్లై ఆగిపోయింది. మధ్యహ్నం 3 గంటల నుండి స్థానికులు ఎల్ ఏం కు విద్యుత్ శాఖ ఫిర్యాదుల నెంబర్ టోల్ ఫ్రీ 1912కు ఫోన్లు చేయగా రాత్రి 9.30 గంటలకు ఎల్ ఏం వచ్చి కాలని ప్రారంభంలో ఉన్న పిర్ల చావిడి వద్ద కాస్త కాలిన కండక్టర్ తీగను సరి చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించి పోయాడు. తర్వాత అర్ధరాత్రి నుండి ఒక్కసారిగా హై ఓల్టేజ్ తో ఈ దుర్ఘటన సంభవించిందని కాలని నివాసులు గృహోపకరణలు కోల్పోయిన బాధితులు వాపోతున్నారు. లక్షల విలువ గల టీవీలు ఫ్రిజ్లు ఫ్యాన్లు అగరవత్తులు ఆయువుడిజతో ఖాళీ బూడిద అయినాయని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు.

# రూ.80లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంత్రి ఎస్ సవిత భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సింగిరెడ్డిపల్లి బస్టాప్ నుండి పాత బస్టాండ్ వెళ్లే బైపాస్ హైవే రహదారిలో రోడ్డు గుంతల మయం కావడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత రూ.80లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించి, భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిమెంట్ రోడ్డును నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు,గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అభివృద్ధి పనులు చేపడుతూ పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, ఎంపిడిఓ నరేంద్ర, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్ర, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, ఉమర్ ఖాన్ పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, రామచంద్ర, దేవా నరసింహులు, బిరే వేణుగోపాల్, జయరామ్, సుబహన్, సైఫుల్లా, మహేంద్ర, వెంకటేష్, శ్రీకాంత్, నబీ రసూల్, బుషభ, చాంద్ భాషా, వెంకటేష్, అనుమోలు హరి, ప్రకాష్ తో పాటు జనసేన సురేష్, సంతోష్, కూటమి నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బైఫర్కేషన్ పేరుతో మహిళలను ఇతర ప్రాంతాలకు పంపడం సబబు కాదు

**తమకు ఈ జిల్లాలలోనే ఉద్యోగాలు కల్పించాలి**

**సిఎండి ని కలిసేందుకు అనుమతి నిరాకరణ**

**తీవ్ర ఆవేదన చెందుతున్న మహిళా ఉద్యోగులు**

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నుంచి పుట్టపర్తి జిల్లాకు మహిళా ఉద్యోగులను బైఫరకేషన్ పేరుతో బదిలీ చేయడం సభను కాదని మహిళా ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన విద్యుత్ శాఖ సీఎం డిని కలిసేందుకు కనీసం అనుమతి కూడా అందించకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ లు అనే నెపంతో తమను అనంతపురం నుంచి పుట్టపర్తి జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు వితంతువులు వికలాంగులుగా ఉన్న తమకు ఎలాంటి ఆధారం లేదని అలాంటి తమను కనీస సౌకర్యాలు కూడా లేని జిల్లాలో విధులు నిర్వర్తించమని చెప్పడం చాలా అన్యాయమని వారు వాపోయారు. నిబంధనల ప్రకారం తమకు ఈ జిల్లాలోని విధులు నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భర్త లేక కనీస ఆధారం లేక పిల్లల బాధ్యత అత్తమామల బాధ్యతలను నిర్వర్తిస్తున్న తమను కనీస కనికరం లేకుండా ఇతర జిల్లాకు కేటాయించడం తీవ్ర అన్యాయమని వారు తెలిపారు. తమ బాధను అర్థం చేసుకోవాలని పుట్టపర్తి జిల్లాకు కేటాయించడం ద్వారా తాము తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తమకు తీరని అన్యాయం చేస్తున్నారని తమపై కనికరం చూపాలని కోరారు.


## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### విద్యుత్ శాఖ ఎస్ఇ శేషాద్రి శేఖర్




**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ విశ్వనాథ్ చౌదరి విద్యుత్ శాఖ డీఈ ఇతర ఉద్యోగులు సిబ్బంది యోగ ఆసనాలను వేశారు. యోగా వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి వివరిస్తూ ప్రతిరోజు తప్పనిసరిగా యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ఎంతో ఉపశమనాన్ని పొందవచ్చునని తెలిపారు. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కణేకల్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మయ్య



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్లు నూతన తహసిల్దార్ గా బ్రహ్మయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా శింగనమల మండలం నుండి కణేకల్ కు బదిలీ పై వచ్చారు. నూతన తహశీల్దార్ కి డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాథ్ వీఆర్వో పవన్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ సహాయకులు స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ బ్రాహ్మయ్య మాట్లాడుతూ రైతులు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తామని భూ సమస్య లేకుండా వారి సమస్యలు పరిష్కరించేందుకు మొదట ప్రాధాన్యం ఇస్తామన్నారు.




# పట్టుకోండి చూద్దాం!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎవరు రక్షిస్తారో అంతుపట్టక ఓటు వేసిన ఆ కూటమి ప్రభుత్వాన్ని నిందించే పరిస్థితి నెలకొంది నేడు. ఇంత జరుగుతున్న జిల్లా పోలీసు యంత్రాంగం అటువైపు దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. కరువు జిల్లా అనంతలోనే ఎంతో శక్తి సామర్థ్యాలు నిజాయితీ కలిగిన పోలీసు అధికారులు ఉన్నప్పటికీ వారిని అక్కడ పోస్టింగ్ ఇవ్వకుండా అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొన్న వారికే పెద్దపీట వేస్తున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇదే అక్కడి స్థానిక దొంగలకు కలిసి వచ్చే అంశంగా మండలంలోని ప్రజలంతా చర్చించుకుంటున్నారు.

### అసలు ఆ పరిగి మండలంలో జరిగిన దొంగతనాలను ఒకసారి పరిశీలిస్తే....

పరిగి మండలంలో ఇటీవలే 11 చోట్ల దొంగలు అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసిన దుకాణాలు, ఇళ్లల్లో దొరికిన కాడికి దోచుకొని వెళ్లిపోయారు. పరిగి మండలంలో పరిగి, కోడిగేనహళ్లి బిందునగర్, మారుతి నగర్, అగ్రిగోల్డ్ లేఔట్, కొడిగేనహళ్లి పంచాయతీ ఆఫీస్ పరిధిలో రెండు బేకరీలలో, ప్రధాన సర్కిల్ లలోను దొరికిన కాటికి దొరికినట్లుగా దోచుకెళ్లారు. చిన్నాచితక కూడా వదలకుండా ఆఖరికి కొడిగెనహళ్లి పంచాయతీలో ట్రాక్టర్లోని డీజిల్ ను సైతం ఏడుసార్లు పైపు కత్తిరించి తీసుకెళ్లారు. ఇలా చెప్పుకుంటూ పోతే తెలిసినవి కొన్ని అయితే బహిర్గతం కానివి మరెన్నో.

### కేసుల నమోదుకే పరిమితం.? ఒక్కరిని పట్టుకుంటే ఒట్టు..

అవునా మీ ప్రాంతంలో దొంగతనం జరిగిందా.. అబ్బా ఎంత పని అయిపోయింది ఒక కంప్లైంట్ ఇవ్వండి చూద్దాంలే. అంటూ సాదాసీదా గానే బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుంటూ కేసు నమోదు చేస్తున్నారే గాని విధి నిర్వహణ నిబద్ధతతో ఒక్క దొంగని పట్టుకున్న దాఖలాలు కూడా కనిపించడం లేదు ఆ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో. దొంగతనం జరిగిందా కేసు నమోదు చేసుకున్నామా విచారణను అటుకెక్కించామా అన్నది తప్ప ఏ విధమైన చిత్తశుద్ధితో విధులు నిర్వహించడం లేదన్న విమర్శలను ఆ మండల పోలీస్ అధికారులు మూటగట్టుకుంటున్నారు. అదేదో చేయాలి అన్నట్టుగా చేస్తూ దొంగతనాలు జరిగిన ప్రదేశాల్లో క్లూస్ టీం చేరుకొని ఫింగర్ ప్రింట్ తీసుకున్న ఎటువంటి ఉపయోగం లేదన్నట్టుగా తయారవుతుంది.




### దొంగలకు.. ఇంటి దొంగల సహకారం?

మండల పరిధిలో కాలర్ ఎగరేసి మరి ప్రతిరోజు ఏడో ఒకచోట దొంగతనాలు చేసుకుంటూ పోతూ ఉంటే ఏమని వర్ణించాలి "మేజర్ న్యూస్" ఏమోగానీ స్థానికంగా మండలంలోనే ఉన్న కొందరు ప్రజలు మాత్రం దోపిడీ దొంగలకు పోలీస్ శాఖలోని ఇంటి దొంగల సహకారం సంపుష్టిగా ఉన్న కారణంగానే ఇదంతా జరుగుతుందన్న విమర్శలను గుప్పిస్తున్నారు. ఇక్కడ పలు అనుమానాలు కలిగించేలా సందేహించాల్సిన అంశం ఏమంటే దొంగతనం జరిగిందని స్థానికంగా పోలీస్ స్టేషన్కు సమాచారం అందుతున్న తక్షణమే రాకుండా తీరిగ్గా రెండు గంటల సమయం తర్వాత పోలీసులు అక్కడికి చేరుకోవడం ఏదో కేసు తీసుకున్నామా! సరేలే విచారిస్తాం అన్నట్టుగా ఉంది తప్ప బాధ్యతగా విధులు నిర్వహించడం మరిచిపోయారన్న విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే స్టేషన్ పరిధిలోని మరి కొంతమంది కానిస్టేబుళ్లు పగటిపూట డ్యూటీకి వచ్చినప్పటి నుంచి చీటీలు వేసి మోసపోయిన వారిని స్టేషన్‌కి పిలిపించి మరీ డబ్బులు ఇప్పించేలా వారి నుండి వీరి నుండి సెటిల్మెంట్లు చేస్తూ జేబులు నింపుకునే పనిలో నిమగ్నం అయ్యారన్న విమర్శలు ఉన్నాయి.

### దడ పుట్టించిన దొంగతనం?

నిన్నటి రోజు అనగా సోమవారం రాత్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సేవా కేంద్రంలో రూ. లక్ష రూపాయలను దోచుకెళ్ళారు. ఇదే విషయంపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా వంద మీటర్ల దూరంలో ఒక టీ స్టాల్ షెల్టర్ ఓపెన్ చేసారు. పక్కనే ఉన్న మరో బేకరీ దుకాణం సెల్టర్ ఓపెన్ చేయడానికి ప్రయత్నించి విఫలం కావడంతో అక్కడి నుండి జారుకున్నారనీ తెలిసింది. ఇదే విషయంపై ఆ షాపుల బాధితులు ఫోన్ చేసి పోలీసులకు విషయం తెలిపిన ఆలస్యంగా సంఘటన ప్రదేశానికి రావడం విస్మయానికి గురిచేస్తుంది. ఇక్కడ సైతం యధా ప్రకారం సదాశివం అన్నట్లుగా పోలీసులు, ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రంలో క్లూస్ టీంతో అక్కడికి చేరుకొని కొన్ని వేలి ముద్రలను సేకరించుకొని వెళ్ళిపోయారు. ఇలా వేలిముద్రలను సేకరిస్తున్నారే గాని దొంగతనాలకు పాల్పడే ఒక్క దొంగను కూడా పట్టుకోకపోవడంపై పరిగి మండలంలోనీ ప్రజలు పోలీస్ శాఖపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ ముఖ్య పాలకులు, పోలీస్ జిల్లా ఉన్నతాధికారులు అటువైపు దృష్టి పెట్టి పరిగి మండల ప్రజల మాన ప్రాణ ఆస్తులను కాపాడాలని పలువురు ఆ మండల ప్రముఖులు కోరుతున్నారు.

# అవినీతి కూ"భేర్" ...

▸▸ మొదటి పేజీ తరువాయి



అలా పెద్ద పెద్ద భవంతులు ఆ ప్రదేశంలో కుప్పలు తెప్పలుగా వెలిశాయి. జిల్లా అధికారులు ప్రజాప్రతి నిధుల పేర్లు వాడేస్తూ వారికి ఇవ్వాలి వీరికి ఇంత ఇవ్వాలి, నేను కూడా అంత ఇచ్చి వచ్చాను. వాళ్లందరికీ ఇస్తేనే తాను ఆ సీట్లో ఉండగలుగుతాను అంటూ అనంతపురం రూరల్ ప్రాంతంలోని పలు నిర్మాణంలో ఉన్న భవంతుల వద్ద స్థానిక పంచాయతీ కార్యదర్శి భారీగా వసూళ్ల పర్వానికి తెర లేపారని అత్యంత కార్యాలయ విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వసూళ్లలో భాగంగానే అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తూ భారీగా అవినీతికి పాల్పడ్డారని సమాచారం. వీటన్నింటిపై దర్యాప్తు,నిఘా సంస్థల జిల్లా ఉన్నత అధికారులు, నియోజకవర్గ ముఖ్య పాలకులు నిశిత పరిశీలన చేస్తే మరెన్నో విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిసింది. కలెక్షన్ కింగ్‌గా కార్యదర్శి పై ఆరోపణలు అనంతపురం రూరల్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న



**నిర్మాణంలో ఉన్న ఈ భవంతి నుండి అక్షరాల రూ,10 లక్షలు అక్రమ వసూళ్లు చేశారని సమాచారం..**

ఆ పంచాయతీ కార్యదర్శి అనంతపురం రూరల్ తో పాటు మరో ప్రాంతానికి ఇన్చార్జిగా ఉన్నారని తెలిసింది. ఈయన పంచాయతీకి పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజల నుండి బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారని సమాచారం. ఈయన ఎక్కడెక్కడ ఏ మేరకు వసూళ్లకు పాల్పడ్డారు అన్న సమాచారం మరో కథనంలో పాఠకులకు తెలియజేసే ప్రయత్నం చేస్తాము.



## ఘనంగా శ్రీదండు మారెమ్మ జాతర



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో అంబేద్కర్ నగర్ నందు మంగళవారం ఘనంగా శ్రీ దండు మారెమ్మ జాతర మహోత్సవం జరిగింది. మహోత్సవ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ దండు మారెమ్మ అమ్మవారి ఆశీస్సులు, చల్లని దీవెనలు పుర ప్రజలపైన ఉండాలని, ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగేంద్రమ్మ, కౌన్సిలర్ సతీశ్ కుమార్, టీడీపీ నాయకులు జయసింహ, శశికళ, భాస్కర్ (బాచి), మంగేష్, మోదా శివ, గణేష్ మరియు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వండి...

### – కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి జాబితాను ఇవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే బూత్ లెవెల్ ఏజెంట్లను గుర్తించి, నియమించుకొని జాబితాను ఇవ్వాలన్నారు. నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు సంబంధిత బూత్ లో ఓటు హక్కు కలిగి ఉండి, ప్రభుత్వ ఉద్యోగిగా ఉండాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా సంబంధిత బూత్ నందు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఆయా పార్టీల ప్రతినిధులతో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వాసుదేవ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో పంటలు పెట్టండి అధిక ఆదాయాన్ని పొందండి

### – పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ సురేంద్ర నాయక్



హిందూపురం కల్చరల్, మేజర్ న్యూస్: – పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రూరల్ మండల పరిధిలోని గ్రామాలైన చలివెందుల, బాలంపల్లి లలో రైతు సేవా మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేంద్ర నాయక్ అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వేసవి దుక్కులు వలన కలిగే ఉపయోగాలు, మొక్కజొన్న లో విత్తనశుద్ధి, కలుపుతీత యాజమాన్యం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం , కత్తెరపురుగు నివారణ గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఫలితాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవగాహనతో పంటలు పెట్టి అధిక ఆదాయాలను పొంద వచ్చని అన్నారు, పశుసంవర్ధక అధికారి డా. రాధిక మాట్లాడుతూ ఈ సీజన్ లో పశువులలో వచ్చే రోగాలు వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పుష్పలత, స్వప్న,రమ్యకృష్ణ, రవీంద్ర రైతులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట

### – సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### – హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు 13.46 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తున్నామన్నారు. పేదలు ప్రవేట్ ఆసుపత్రులలో చికిత్స తీసుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం అన్నారు. అనంతరం సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మాకు చెక్కులను అందజేసి ఆర్థికంగా ఆదుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### – అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్





అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో భారీగా నిధులు కేటాయించి పెద్దపీట వేసిందని అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ అన్నారు. మంగళవారం అనంతపురము రూరల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. అనంతపురము అర్బన్ పరిధిలో నాలుగు పంచాయితీల్లో సంవత్సరం కాలంలో రూ. 6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజిలు, తాగునీటి ట్యాంకుల నిర్మాణలు పూర్తి చేసిందన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అర్బన్ పంచాయతీల్లో ఇంకా ఎవైనా అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాబీ మా పంచాయతీకి నిధులు లేక అభివృద్ధిపనులు జరగడం లేదని, 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలని, స్టాప్ డ్యూటిని విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని వ్యవసాయ, హార్చికల్చర్, వైద్యం, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, ఉపాధి హామీ పథకం అధికారులు తమ శాఖలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అధికారులను దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి చంద్రకుమర్, ఎంపీడీవో దివాకర్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, డిప్యూటి ఎంపీడీవో వెంకటనాయుడు, ఏవో శ్రీనివాసులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వంలో సాహసోపేత నిర్ణయాలు..

### – ఎంపీ వెంకట సత్యనారాయణ



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో 11 సంవత్సరాల సుపరిపాలన దినోత్సవ మేధావుల సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారంతో దేశంలో కొత్త శకం ప్రారంభమైందని, ప్రజా సంక్షేమ విధానాలతో పాటు దేశ దశను–దిశను మార్చారన్నారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు పిలుపునిచ్చారని, ఎవరు ఊహించని అనేక కఠినమైన నిర్ణయాలు ప్రధానమంత్రి తీసుకున్నారన్నారు. మారుతున్న పరిస్థితులలో మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతవైనవని, జమ్మూ కాశ్మీర్ లోఆర్టికల్ 370 తొలగింపు, రద్దు పై దేశవ్యాప్తంగా గందరగోళం చెలరేగి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతాయని భావించగా ఎక్కడ అల్లర్లు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వే కనెక్టివిటీ వేగంగా విస్తరిస్తుందని, ప్రపంచంలో అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతన పై వందే భారత్ పరుగులు మొదలయాయన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు వేగంగా జరగడమే కాకుండా ఆ ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి ప్రధానమంత్రి స్వయంగా సమీక్షలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

### మత పెద్ద ముసుగులో బాలికను అత్యాచారం చేసిన

# కామాంధుడు ఫయాజ్ బాషా అరెస్టు

- మత పెద్ద ముసుగులో బాలికపై పలుమార్లు అత్యాచారం
- గర్భం దాల్చిన బాలిక.. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరింపులు
- బాలిక తల్లి ఫిర్యాదుతో మత పెద్దపై పోక్సో కేసు నమోదు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అతనొక మత పెద్ద. వారి మతస్థులకు మంచీచెడు చెబుతుంటాడు. అయితే ఆ పెద్దమనిషి ఓ బాలిక పట్ల కర్కశంగా ప్రవర్తించికాటేశాడు. ఫలితంగా ఆబాలిక గర్భం దాల్చింది. లోకం తీరు తెలియని ఆ అమాయకురాలు కడుపులో బిడ్డను మోస్తోంది. ఈ అమానవీయ ఘటన అనంతపురం జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. నగరానికిచెందిన యాభై ఏళ్ల మహమ్మద్ ఫయాజ్బానికంగా మసీదుల్లో మత పెద్దగా చలామణి అవుతున్నాడు. ఇతడికి సంతానం లేదు.బావమరిది కుమార్తెను పెంచుకుంటున్నాడు.ఆ చిన్నారి ఆలనా పాలనా చూసుకోవడానికిబంధువుల అమ్మాయిని రెండేళ్ల క్రితం తెచ్చుకున్నాడు. ఆ అమ్మాయిచదువుకోలేదు. అభం శుభం తెలియని అభాగ్యురాలిపై ఆ దుర్మార్గుడి కన్ను పడింది.కామ కోరికలు తీర్చుకోవాలనుకున్నాడు. అవకాశం కోసం ఎదురు చూసేవాడు. భార్య ఇంట్లో లేనపుడు బాలికకు మాయమాటలుచెప్పి దగ్గరకు తీసుకుని పలుమార్లు శారీరకంగా అనుభవించాడు. ఎవరికైనా చెబితేచంపేస్తానని బెదిరించేవాడు. దీంతో బాలిక మౌనంగా ఉండిపోయింది. ఇటీవల కడుపునొప్పి రావడంతో తల్లికి ఫోన్లో చెప్పింది.నగరానికి వచ్చిన బాధితురాలి తల్లి.. బాలికను రెండు రోజుల క్రితం నగరంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లింది. పరీక్షించినవైద్యులు బాలిక ఆరునెలల గర్భవతి అనితేల్చారు. వారి సూచనతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడంతో అసలు విషయం బయటకుపొక్కింది. పోలీసులకు విషయం తెలియడంతో బాధితురాలిని ఓ హోంలో ఉంచారు.ఆమె నుంచి స్టేట్మెంట్.. రికార్డు చేశారు.కాగా నిందితుడు సంపన్నుడు కావడం, వారిమతంలో పలుకుబడి ఉండటంతో విషయంబయటకు పొక్కకుండా ప్రయత్నించినట్లు తెలిసింది. నిందితుడి ని దిశా డిఎస్పి మహబూబ్ బాషా అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే..



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతలక్ష్మి, ఎంపీపీ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో 3 సంవత్సరాలు పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న 8 మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చేసి, అంగన్వాడిలో ఇచ్చే పూర్వ ప్రాథమిక విద్య సర్టిఫికేట్ అందజేశారు. తరువాత పిల్లలను రాజీవ్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లల పేర్లను నమోదు చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఓ తల్లులతో మాట్లాడుతూ పిల్లలకు 6 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు అంగన్వాడీ కేంద్రాల్లోనే విద్యనందించాలని,ఇప్పుడు అంగన్వాడి కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మనోహరమ్మ, లక్ష్మీ, తల్లులు పాల్గొన్నారు.

## తల్లి వందనం కార్యక్రమంపై సమావేశం - ఎంపీడీవో



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో తల్లి వందనం కార్యక్రమం పై సమావేశాన్ని ఎంపీడీవో సాయి మనోహర్, ఎంఈఓ గోపాల్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లివందనం అనే కార్యక్రమంలో ప్రతి లబ్ధిదారులు నష్టపోకుండా చూడాలని వారు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ తల్లి వందన కార్యక్రమం అందరికీ లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లాను ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించి కార్యకర్తల సమీక్షా సమావేశం విజయవంతం అయిన శుభ సందర్భంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి అధ్యక్షులు ఎం హెచ్ ఇనయ్ తుల్లాను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చైతన్య పరచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోవు సాధారణ ఎన్నికలలో శర్మిలారెడ్డి నాయకత్వంలో డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా సహాకారంతో రాహుల్ గాంధీని దేశ ప్రధానిమంత్రిని చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎంఇ కిఫాయతుల్లా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ మహా సంఘం జిల్లా అధ్యక్షులుగా కైపా ద్వారకనాథ శర్మ



ధర్మవరం మేజర్ న్యూస్: అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ కైపా ద్వారకా నాదశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి ప్రసాదు శర్మ ఆదే శాలు అందాయి. సందర్భంగా బ్రాహ్మణ సంఘం నూతన జిల్లా అధ్యక్షులు కైపా ద్వారకానాథ్ శర్మ మాట్లాడుతూ తనను ఏకగ్రీవం గా ఎంపిక చేయడంలో కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ, రాష్ట్ర పతినిధి అనంత కుమారి, రాష్ట్ర ఏబీవీఎం ఈ డి సెల్ స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ రానువ నరేష్ కుమార్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులను అలాగే జిల్లా కమిటీని ఏర్పాటు చేశాలా కృషి చేస్తూ బ్రాహ్మణు ల ఉన్నతికి శక్తివంచన లేకుండా పని చేయడం జరుగుతుందన్నారు.

## ఈ ఏడాది కూడా మంచి ఉత్తీర్ణత శాతం పెంచాలి



ధర్మవరం మేజర్ న్యూస్: ప్రతిఏడాది లాగే ఈ ఏడాది కూడా ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా అద్యాపకులు కృషిచేయాలని డీఐఈఓ సయ్యద్ మౌలా సూచిం చారు. మంగళవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలోని తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినిలతో మాట్లాడారు... ఆద్యాపకులు సక్రమంగా విద్యను బోధిస్తున్నారా, కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అడిగితెలుసుకున్నారు. అనంతరం మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి వడ్డించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి, కళాశాల అభివృద్ధి బండి వేణుగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి భారీగా చేరికలు..

- దౌర్జన్యాలు దోపిడీలు భూకబ్జాలో వైసిపి ఆరి తేరింది
- వైసిపి దోపిడీ పాలనను బహిర్గతం చేయడమే కూటమి ధ్యేయం
- నాడు-నేడు అవినీతిపై విచారణకు సిద్ధమా కేతిరెడ్డి?
- బహిరంగ సవాల్ విసిరిన హరీష్ బాబు



ధర్మవరం మేజర్ న్యూస్: వైసిపి ప్రభుత్వంలో జరిగిన నాడు నేడు అవినీతితో పాటు దౌర్జన్యాలు నీ దోపిడీలు, మీ కబ్జాలపై బహిరంగ విచారణకు సిద్ధమా? అంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కి మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు సవాల్ విసిరారు. ధర్మవరం మండలం చింతలపల్లి గ్రామంలో భారీ ఎత్తున బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా హరీష్ బాబు నేతృత్వంలో పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో నారా కొండయ్య చౌదరి, ఎజ్జే రమేష్, వసంతపురం రమేష్ తమ అనుచరులతో సహా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కదువా కప్పి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఇది కేవలం పార్టీలో చేరిక కాదని, ఇది నిజమైన అభివృద్ధి, పాలనా పారదర్శకత పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనమాన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే, వైసీపీ నాయకులు మాత్రం అవినీతి కూపంలో మునిగిపోయారు అని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి చిగిచెర్ల సొసైటీ భూములలో 100 ఎకరాలకు పైగా బినామీ పేర్లతో కుంభకోణానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. నాడు%-%నేడు పథకంలో స్కూళ్ల అభివృద్ధి పేరిట జరిగిన వేల కోట్ల అవినీతిపై విచారణలు చేపట్టాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు డిమాండ్ చేశారు. స్కూళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు కేతిరెడ్డి కి లేదని, తన హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన అవినీతిపై ఆయన చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ప్రజలు విశ్వాసంతో బీజేపీలో చేరుతున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య, ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, మైనార్టీ మోర్చా నబి రసూల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి చంద్ర మహేష్, బిజెపి నాయకులు వీర నారప్ప, ఆర్వీటి ఆనంద్, పోతుకుంట రాజు, నారప్ప, గొట్లూరు అనిల్, వడ్డే శీన, బోయ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని విశ్వదీపా సేవా సంఘం కార్యాలయం లో ఆ సంఘం వ్యవస్థాపకుడు కోళ్లమొరం చంద్రశేఖర్రెడ్డి ఆద్వర్యంలో మం గళవారం ప్రపంచ రక్తదాతల దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా ఆసంఘం ఫౌండర్ కోళ్లమొరం చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. అనంతరం అత్యధికంగా రక్తదానం చేసిన వారికి సేవాసంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అద్యక్షుడు గాజుల సురేశ్, సభ్యులుచంద్ర, కేశవరెడ్డి, ప్రభాకర్రెడ్డి, మాదవ, జుజూర్రెఘు, నారాయణస్వామి, మధుసూదననాయుడు, బార్గవ, ఆదినారాయణ, సుబ్రమణ్యం, నాగార్జున, కిరణ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సందర్శిం చేలా చర్యలు చేపట్టాలి

### - గ్రంథాలయ కార్యదర్శి రమా

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ గ్రంథా లయాల సందర్శిం చేలా గ్రంథాలయాల అవశ్యకతను గుర్తిం చేలా సిబ్బంది కార్యా చరణ అమలు చేయా లని పాఠకులకు అవ సరమైన మెటీరియల్ ను ఏర్పాటు చేయా లని, గ్రంథాలయ పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ కార్యదర్శి రమా సిబ్బందికి సూచించారు. మంగ ళవారం స్థానిక గ్రంథాలయాన్ని రమ ఆకస్మికతనికి నిర్వ హించారు. గ్రంథాల యాలలో నిర్వ హిస్తున్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయం మరియు ఆవరణ లో పారిశుద్ధ్య పనులు చేపట్టి ఆక్లాతకరమైన వాతా వరణం కల్పించాలని, గ్రంథాలయ రక్షణకు మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణం సత్వరమే పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సంప్ర దించాలని ఆమె తెలిపారు. పాఠ కులకు, విద్యార్థులకు, ఉద్యోగాస్తులకు అవసరమైన మెటీ రియల్ను అందుబా టులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బుజ్జి నాయక్ తది తరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేయడం బాధ్యతగా అనుకోవాలి

### విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేయ డం బాధ్యతగా వ్యవహ రించాలని విశ్వదేపా సేవా సంఘం వ్యవస్థా పకులు కోళ్లమోరం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవంను పురస్కరించుకొని కార్యాలయంలో అత్యధిక రక్తదానం చేసిన వారందరికీ సేవా సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానములకన్నా మిన్న అని తెలిపారు. రక్తదానం మరో ఇరువురికి ప్రాణదానం అవుతుందని తెలిపారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా రక్తదానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల సురేష్ తో పాటు చంద్ర, కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాధవ, జుజర్ రఘు, నారాయణస్వామి, మధుసూదన్ నాయుడు, భార్గవ, ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, నాగార్జున, కిరణ్ పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ దృష్టికి భూ నిర్వాసితుల గోడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా అత్యంత విలువైన భూములు కోల్పోయి భారీ ఎత్తున నష్టపో యిన రైతుల సమస్యలను రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ తెలిపారు. మంగళవారం పుట్టప ర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వికసిత భారత్ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ సత్యనారాయణ దృష్టికి స్థానిక రైతుల ఇబ్బందులు తెలియజేయడం జరిగిందన్నారు. గత 24 రోజులు గా రైతులు చేస్తున్న ఆందోళనలు, పనులు అడ్డుకుంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తేవడం జరిగిందన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర మేరకు పట్టణ శివారులో ఎకరా కోటి రూపాయల 20 లక్షలు ఉండగా కొద్దిపాటి పరిహారం ప్రకటించడం అన్యాయమని, తద్వారా భూములు కోల్పోతున్న రైతుల పెద్ద ఎత్తున నష్టపో తున్నట్లు, ఆయన దృష్టికి తేవడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.

## ఎంజీఎం పాఠశాల విద్యార్థులకు యూనిఫారం పుస్తకాలు పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో స్థానిక ఎంజీఎం హైస్కూల్ నందు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర లో భాగంగా విద్యార్థులకు యూనిఫారమ్, పుస్తకాలు, బెల్ట్ మరియు బూట్లు కిట్ పంపిణీ చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో తమ చదువులను శ్రద్ధగా చదవాలని, జ్ఞానాన్ని సంపాదించి, నైపుణ్యాలను నేర్చుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని, విద్యార్థులు దేశానికి భవిష్యత్తు, వారి అభివృద్ధి సమాజానికి చాలా ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగనాయకులు, ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ ఆలయానికి గ్రానైట్ వితరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో శ్రీకంఠపురం, ఎస్.సి. కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమునకు టీడీపీ సీనియర్ నాయకులు మంగేష్ లక్ష రూపాయలు విలువగల గ్రానైట్ ను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గిరీష్ కుమార్, టీడీపీ నాయకులు తిమ్మయ్య, టైలర్ గంగాధర్, సాగునీటి చెరువు వెంకటేష్, మహేష్, ఉదయ్, ఆదెప్ప, నరసింహప్ప, గంగప్ప మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ పుట్టినరోజు వేడుకలు

### – హరిత నేస్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ : హరిత నేస్తం నిర్వాహకులు రాయసం హరిప్రసాద్ కుమార్తె డాక్టర్ మేఘన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కదిరి ఆర్డిటి ఫీల్డ్ ఆఫీసు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దిల్షాదున్నిసా , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప, ఫారెస్ట్ సిబ్బంది, 1981 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థుల ప్రతినిధి చలపతి, వారి మిత్ర బృందం హాజరయ్యారు. మొక్కలు నాటిన అనంతరం అక్కడే ఉన్న అనాథ పిల్లలు, బుద్ధిమాంద్య పిల్ల లతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. వక్త లు మాట్లాడుతూ పుట్టిన రోజున గుర్తు గా మొక్క నాటే కార్యక్రమం అందరికీ ఆదర్శ ప్రాయమని, అలాగే అనాథ పిల్లలకు ఆదుకోవాలని తపన హరిప్రసాద్ లాగే అందరికీ ఉండా లని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప తెలిపారు. ప్రసంగాలనంతరం హరిప్రసాద్ తన స్వంత నిధులతో స్కూల్ యూనిఫామ్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు. తర్వాత పూర్వ విద్యార్థి కె. మునీర్, కె.వి. రమణ లు పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరిత నేస్తం నిర్వాహకులు రాయసం హరిప్రసాద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామచంద్ర రెడ్డి, ఫారెస్ట్ సిబ్బంది, 1981 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు అనువైన ప్రాంతాలకు బదిలీ చేయాలి

### – ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం

నల్లమాడ, మేజర్ న్యూస్: ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయు ల బదిలీల్లో ఎం టి ఎస్ కింద పని చేస్తున్న 1998 సంవత్సరం నుండి 2008 ఉపాధ్యాయుల బదిలీలు గురించి జీవో నెంబర్ 28 వల్ల నష్టపోతున్న ఉపాధ్యాయులు జీవో నెంబర్ 39 ద్వారా 2021 వ సంవత్సరంలో ఎంటీఎస్ ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. 2023 సంవత్సరంలో బదిలీల్లో వీరికి వారు నివాసం ఉన్న దగ్గర మండలం లోనే నియామకం ఇవ్వడం జరిగింది. 2025 సంవత్సరంలో జరుగుతున్న ఈ బదిలీల్లో మిగిలిపోయిన ఖాళీ స్థానాలకు ఎంటిఎస్ ఉపాధ్యాయుల చేత భర్తీ చేస్తామంటున్నారు. వీరికి హెచ్ ఆర్ ఏ.డి ఏ లు లాంటి అలవెన్స్ లేనందువల్ల వ్యయప్రయాసలకు ఓర్చి సుదూర ప్రాంతాల్లో వెళ్లి ఉద్యోగం చేయడం వలన కుటుంబాలకు దూరంగా తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతారు. కావున ప్రభుత్వ పెద్దలు అధికారులు పునర్ ఆలోచన చేసి ఎం టి ఎస్ ఉపాధ్యాయులను వారు నివసిస్తున్న ప్రాంతానికి దగ్గరలోనే బదిలీ చేయాలని ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ విశ్వనాథ్ రెడ్డి, సత్య సాయి జిల్లా అధ్యక్షులు బడా హరిప్రసాద్ రెడ్డి లు డిమాండ్ చేశారు

# సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వ వైఫల్యం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న తరుణంలో ఎన్నికల హామీలలో ఇచ్చిన సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ చౌదరి లు విమర్శించారు. మంగళవారం స్థానిక ఆంజనేయస్వామి గుడి ఆవరణలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం, అందరి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండా కఠిన నియమ నిబంధనలు పాటించి అర్హులైన వారికి డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికి గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే పెట్టుబడి సాయం నిధులు మంజూరు



చేయాలని కోరారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన పాలనను అందించాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, పర్వీ న్ భాను సర్పంచులు, రంగారెడ్డి, గోవిందు, రఫీ ,ఎంపీటీసీలు, నాయకులు, కుర్లి రంగారెడ్డి, కోళ్ల కృష్ణా రెడ్డి , అంజనప్ప, రమేష్ నాయక్, హనుమంతు, టోపీ సాబ్, ఎల్లేశ్వర, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారెన్న, ఇంద్రప్ప, నాగప్ప, తో పాటు పలువురు మహిళలు, కార్యకర్తలు ఉన్నారు.

## రాజ్యసభ ఎంపీ పాకను కలిపిన మండల బిజెపి నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్ :శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షులు జీ ఎం శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వికసిత భారత దేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ పాక వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. సందర్భంగా లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం. నరసింహ మూర్తి మర్యాదపూ ర్వకంగా ఎంపీని కలిసి కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ ఎంపీ సభ్యులు సత్యసాయి జిల్లా కు మొదటిసారి విచ్చేసిన సందర్భంగా ఎంపీ కి దృశ్యాలు వ కప్పి సన్మానించడం జరిగింది. అనంతరం స్థానిక సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూర్తి, మండల ఉపాధ్యక్షులు హెచ్. ఆనందప్ప,ప్రధాన కార్యదర్శి నాగ భూషణ, రాము. నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమడగూరులో పట్టు కోల్పోతున్న వైసీపీ

### – జగన్ అంటే నమ్మకం..చంద్ర బాబు అంటే మోసం పుస్తకావిష్కరణ కార్యక్రమానికి స్పందన కరువు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : 2019 సార్వత్రిక ఎన్నికల్లో కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అమడగూరు మం డలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా అంతకు మునుపు 2014 లో ప్రతిపక్షంలో ఉన్నా కానీ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ ఎంతో బలంగా ఉండేది. వైసిపి పార్టీ అధిష్టానం ఏ పిలుపు వచ్చిన వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలను ఎంతో దిగ్విజయంగా అయితే మంగళవారం నిర్వహించిన జగన్ అంటే నమ్మకం .. చంద్రబాబు మోసం పుస్తకా ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టుమని పదిమంది కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరు కాకపోవడం ఆ పార్టీ రోజురోజుకు దిగజారుతుందని.. పలువురు ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి సతమతం అవుతున్న మండలంలో క్యాడర్ పూర్తిగా దూరమవుతుంది. ఇదిలా ఉంటే మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు కష్టం వస్తే ఏ నాయ కుడు పట్టించుకుని పాపన పోలేదని బహిరంగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ బాధను వెళ్లగక్కుతున్నారు. ఇప్పటి కైనా పార్టీ అధిష్టానం, పుట్టపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మేల్కొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఒక తాటిపై తెచ్చి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బ్రతికించాల ని పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నారు.

## పాఠశాలను పునరుద్ధరించండి

### – విద్యార్థుల తల్లిదండ్రుల వినతి



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని రామగిరి గ్రామంలో ప్రాథమికో న్నత పాఠశాలను డౌన్ గ్రేడ్ చేసి ప్రాథమిక పాఠశాలగా మార్చడం పై వివాదం చోటుచేసు కుంది. రామగిరి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల పునరుద్ధరిం చాల్సిందేనని మంగళవారం విధులకు హాజరైన ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులు వాగ్వివాదా నికి దిగారు. విషయం తెలుసుకు న్న ఎంఈఓ జయానాయక్ అక్కడికి చేరుకొని తల్లిదండ్రులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ తల్లిదండ్రులు శాంతిం చలేదు. పరిస్థితి ఉధృతం అవుతుండడంతో పోలీసులు రంగప్రవేశం చేసి శాంతిం పజేశారు. రామగిరిలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రాథమికో న్నత పాఠశాలగానే పునరుద్ధరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పట్టుబట్టారు. దీంతో చేసేదేమీలేక ఎంఈఓ జయానాయక్ వినతిపత్రం అందజేస్తే ఉన్నతాధికారు ల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తల్లిదండ్రులు విన తిపత్రం అందజేశారు.

## ఘనంగా జాతర



పామిడి, మేజర్ న్యూస్: పట్టణం లోని రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం పెద్దమ్మ, గంగమ్మ జాతర ఘనం గా జరిగింది. స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నుంచి రజకలు బోనాలు ఎత్తుకొని మెయిన్ బజార్ మీదుగా బొడ్రాయి వద్ద చాకలి వీధిలో గల పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పెన్నానదిలో గంగపూజ చేపట్టారు. అనంతమ్మ గంగమ్మకు జాతర నిర్వహించారు. రజకులు సహపంక్తి భోజనాలు చేపట్టారు. ఈ వేడుకలకు రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ లింగమయ్య, మండల అధ్యక్షులు సీ సుంకన్న, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి అనీల్, సీనియర్ నాయకులు స్టిచ్వెల్ శ్రీరాములు, పెద్దరాయుడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు లాకెల్లిన దుండగులు..



రొళ్ల మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల హెచ్టిహల్లి,కి చెందిన అనితమ్మ అను మహిళ మెడలోని బంగారు గొలుసు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రోజు లాక్కెళ్ళారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాధిత మహిళ అనితమ్మ తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తుతెలియని దుండగులు అనితమ్మ ద్విచక్ర వాహనాన్ని ఆపి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాకెళ్ళినట్టు పోలీసులకు ఫిర్యాదు చేసిందని వివరించారు.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం

## – మంత్రి యస్ సవితమ్మ – జవాన్ మురళి నాయక్ కుటుంబానికి రూ.50లక్షల చెక్కు అందజేత

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో దేశ రక్షణ కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని రాష్ట్ర బిసి సంక్షేమం, జౌళి, టెక్స్ టైల్స్ శాఖా మంత్రి యస్ సవితమ్మ అన్నారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో వీర మరణం పొందిన గోరంట్ల మండలం కల్లితాండా గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని గౌరవిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మంగళవారం మంత్రి రూ.50లక్షల ఆర్థిక సాయం, 5 ఎకరాల పొలం, గోరంట్ల లే అవుట్ నందు 6 సెంట్ల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం తరఫున అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి యస్ సవితమ్మ మాట్లాడుతూ జవాన్ స్మారకార్థం రూ.14లక్షల వ్యయంతో సమాధిని నిర్మించడమే కాకుండా, ఇంటి నుండి సమాధి వరకు సీసీ రోడ్ ను నిర్మించడానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు వీర జవాన్ స్వగ్రామమైన కల్లి తాండాకు ఆయన పేరు పెట్టడానికి చర్యలు చేపట్టామన్నారు. అలాగే మురళి నాయక్ విగ్రహం ఏర్పాటుకు పనులను కూడా త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. జవాన్ మురళి నాయక్ ప్రాణత్యాగం ఈ ప్రాంతానికి, జిల్లా, రాష్ట్రానికే కాక దేశానికే గర్వకారణం అన్నారు. వారి తల్లిదండ్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎల్లప్పుడూ వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా



ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇక్కడికి వచ్చి జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు కూడా అర్పించారన్నారు. మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం తరపున ప్రకటించిన హామీను నెరవేర్చామన్నారు. అనంతరం జవాన్ మురళి నాయక్ సమాధి వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జిల్లా సైనిక్ సంక్షేమధికారి తిమ్మప్ప, డీఐపీఆర్వో వేణుగోపాల్ రెడ్డి తహసీల్దార్ మారుతీ, కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, కార్యదర్శి నరసింహప్ప, మజిసా, ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ కన్వీనర్ సోము, నరేష్, పచ్చ అశోక్, ఉత్తమ రెడ్డి, నీడిమామిడి, నిమ్మల శ్రీధర్, బెల్లల చంద్ర ఉమారఖాన్, అజుము, గిరి, చంద్రబాబు, చంద్ బాషా, తిరుపాల్, భాస్కర్ రెడ్డి, రూషబాదేవుడు, బొబ్బిలి రామ్మోహన్, లక్షిపతి, విక్రమ్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

# కరువు సంక్షోభ నిర్వహణ ప్రణాళికను అమలు చేయాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి



అనంతపురం, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : కరువు సంక్షోభ నిర్వహణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కరువు సంక్షోభ నిర్వహణ జిల్లాస్థాయి కమిటీ సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు కరువు సంక్షోభ నిర్వహణ ప్రణాళికను పక్కాగా తయారు చేసి అమలు అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామస్థాయి నుంచి కరువు నివారణపై ఇప్పటినుండే ముందస్తు ప్రణాళిక సంబంధిత శాఖ పరిధిలో చర్యలు తీసుకోవాలని, అలాగే వాటిని అమలు చేసే క్రమంలో ప్రతి డాక్యుమెంట్స్ ఫొటోస్ జియో కోఆర్డినేటర్ తో తీసుకోవాలని, వాటిని భద్రపరచాలని ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించిన ఖర్చుల వివరాలు కూడా క్షేత్రస్థాయి అధికారి వద్ద పక్కాగా ఉండాలన్నారు. ప్రతి శాఖ వారు కరువు నివారణ కొరకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా మరియు హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్.ఎల్.సి కాలువలకు ఇరువైపులా పొలం గట్ల వెంబడి వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులు డ్వామా శాఖతో సమన్వయం చేసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని పెంచడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కరువు సమయంలో పశువులకు సంబంధించి గడ్డి, దానా, నీళ్లు మరియు మందులు అందుబాటులో ఉంచే విధంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కరువు నివారణ సంబంధించి కొత్త సాంకేతికతను శాస్త్రవేత్తలు అందించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు మెరుగుపడే విధంగా జిల్లా పరిషత్ సీఈవో మరియు జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ప్రతిరోజు ఉదయం పంచాయతీ స్థాయిలో చెత్త సేకరణ మరియు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిని సారించి పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి పనులు ఖచ్చితంగా ఉదయం 6 గంటల నుండి ప్రారంభం కావాలని, ఉపాధి కూలీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని పనులు కల్పించాలని, ఫీల్డ్ సిబ్బంది పనితీరుపై ప్రత్యేక నిఘా ఉంచి పనులు పూర్తి చేయాలని, సక్రమంగా పనిచేయకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని డ్వామా పి.డి.ని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి యు.ఉమా మహేశ్వరమ్మ, జెడ్పి సీఈవో రామసుబ్బయ్య, డ్వామా పి.డి సలీం భాష, సిపిఓ అశోక్ కుమార్, పలువురు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన తెదేపా నాయకులు జెసి పవన్



తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా తెదేపా నాయకులు జెసి పవన్ కుమార్ రెడ్డి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని ఢిల్లీలోని మంత్రి చాంబర్లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెసి పవన్ కుమార్ రెడ్డి అనంతపురం జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై మంత్రితో చర్చించారు.

# మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్రలో పాల్గొన్న మేయర్



అనంతపురం, మేజర్ న్యూస్ : రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) పరిరక్షణకు వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఆర్డీటీ పరిరక్షణ ఆవశ్యక్తపై ప్రజలను చైతన్యపరిచేందుకు జూన్ 4న పాదయాత్ర ప్రారంభించి 62 గ్రామాలలో 209 కిలోమీటర్లు మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర చేపట్టడం గొప్ప కార్యక్రమమన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.మేయర్ తోపాటు కార్పొరేటర్లు కమల్ భూషణ్,అనిల్ కుమార్ రెడ్డి, సంపంగి రామాంజనేయులు, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కుళ్లయిస్వామి,దాదా ఖలందర్,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

## – టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్



పామిడి, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయమని టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని బ్రాహ్మణవీధిలో నివాసం ఉంటున్న విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్ ప్రమాదానికి గురై చెయ్యి విరగడంతో మంగళవారం ఆయన టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ యోగక్షే మాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇతరులకు సాయం చేయబోయి కాలు పోగొట్టుకోవ డంతో కృత్రియ కాలు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### మౌళిక సదుపాయాల కల్పణకై ప్రత్యేక దృష్టి

పట్టణంలో మౌళిక సదుపాయాల కల్పణకై ప్రత్యేక దృష్టి సారించాలని తెలుగు తమ్ముళ్లకు సూచించారు. పట్టణంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సం దర్భంగా 13వ వార్డులోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మౌళిక వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, నాయకులు విజయభాస్కర్నాయుడు, శివ,బొమ్మా మోహన్ కృష్ణ, శీన, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



అనంతపురం, మేజర్ న్యూస్ : నగర శివారులోని నేషనల్ పార్క్ సమీపంలో తాటిచెర్ల రైల్వే స్టేషన్ కు సమీపంగా గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గమనించిన స్థానికులు విషయాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో రైల్వే పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు 45 నుంచి 50 ఏళ్ల లోపు ఉంటారని తెలిపారు. మృతదేహం గుర్తుపట్టని విధంగా ఉందని స్పష్టం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. తగిన ఆధారాలతో గుర్తిస్తే వారికి మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.

## కొండను తవ్వి ... ఎలుకను పట్టినట్టు చందంగా సామాజిక తనిఖీ

### – రాత్రి 10 గంటలలో ఉపాధి ప్రజా బహిరంగ సభ
### – ఆరు కోట్ల పనులకు.. రెండు లక్షలే అవినీతి అంట
### – సామాజిక తనిఖీ బృందంపై మండల ప్రజల అనుమానాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: అమడగూరు, మేజర్ న్యూస్ :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 2024, జూలై నుండి 2025 మార్చి 31 వరకు ఏడాదికి గాను మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయ తీల్లోనూ జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై గత పది రోజులుగా 17 వ విడు త సామాజిక తనిఖీ బృందం గత పది రోజులుగా సామాజిక తనిఖీ బృందం తూతు మంత్రంగా సర్వే చేపట్టారు. మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీలు కాను మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ పనుల్లో ఏడాదికి గాను ఆరు కోట్ల మేర ఉపాధి హామీ పనులు చేస్తే కేవలం సామాజిక తనిఖీ బృందం కేవలం రెండు లక్షలు మాత్రమే అవినీతి జరిగిందని తనిఖీ బృందం బహిరంగ ప్రజావేదికలో వెల్లడించడం సర్వత్ర విమర్శలకు దారి తీస్తుంది. సామాజిక తనిఖీ బృందం కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా మండలం లో సామాజిక తనిఖీ బృందం తీరు పై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మండలంలో సామాజిక తనిఖీ బృందం బహిరంగ ప్రజావేదిక రాత్రి 10 గంటల లో బహిరంగ ప్రజావేదిక నిర్వహించడంపై పలు అనుమానాలకు దారి తీస్తోంది. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీలో భాగంగా వచ్చిన ఫిర్యాదులు, తనిఖీ బృందం గుర్తించిన అంశాలపై సోమవారం రాత్రి 10 గంటల సమయంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపిటివో మునియప్ప, అధ్య క్షతన బహిరంగ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 10 గ్రామ పంచాయతీ లలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం బహిరంగ ప్రజావేదికలో చదివి వినిపించారు. మండల వ్యాప్తంగా,( ఆరు కోట్లు)ఉపాధి హామీ పనుల అయినా పండ్ల తోటల పెంపకం, గ్రామీణ ప్రాంతాలకు రహదారులు, ప్రభుత్వ భవనాలు, ఉపా ధి కూలీలకు ఉపాధి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు మండల వ్యాప్తంగా (ఆరు కోట్లు) రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా ఖర్చు చేసినట్లు సామాజిక తనిఖీ బృందం తెలిపారు. వీటిలో కేవలం(రెండు లక్షలు),రూపాయలు అవినీతి జరిగినట్లు సామాజిక తనకీ బృందం బహిరంగ ప్రజా వేదికలో వెల్లడించారు. ఈ కార్య క్రమంలో పిడి విజయేంద్రప్రసాద్, ఎంపీడీవో మునెప్ప, ఏవీఓ రవికుమార్, ఏపీడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఆర్ పి చంద్రమోహన్, ఏపీఓ అమరావతి, పిఆర్ జె ఈ గుప్త, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడుపుతున్న భాష్యం విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### – ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి



హిందూపురం మేజర్ న్యూస్: అక్రమంగా పాఠ పుస్తకాల పేర్లతో యూనిఫాం పేర్లతో వేల రూపాయల వసూలు చేస్తు,అనుమతి లేకుండా నడుపుతున్న భాష్యం విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మంగళవారం పాఠశాల ముందు విద్యార్థి నాయకులు తో కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేల రూపాయలు వసూలు చేస్తున్న భాష్యం విద్యాసంస్థలను సీజ్ చేయాలి. అదేవిధంగా భాష్యం విద్యాసంస్థలు విద్యా మాఫియా చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ మాయమాటలు చెప్పి విచ్చలవిడిగా పర్మిషన్లు తీసుకొని నడుపుతున్న వాటిని వెంటనే తీసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్,భరత్, మొహమ్మద్ అలీ, సుశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వరం తల్లివందనం పథకం

### -ఎన్ఆర్ కాలనీలో ఎన్టీఆర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల చదువులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లివందనం పథకం వరంలాంటిదని రాప్తాడు నియోజకవర్గ తెలుగు రైతు విభాగం ఉపాధ్యక్షులు ప్రదీప్ పేర్కొన్నారు. తల్లివందనం సొమ్ము విద్యార్థుల ఖాతాల్లో జమకావడంతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు మంగళవారం అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలోని ఎన్ఆర్ కాలనీ ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, స్థానిక ప్రజలతో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలుగు రైతు విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రదీప్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలల్లో భాగంగా మాట తప్పకుండా చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ. 15వేలు చొప్పున తల్లివందనం పథకం సొమ్మును జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రూ. 2వేలు చొప్పున పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన ఖర్చు



చేయడం మంచి పరిణామన్నారు. తల్లితండ్రులకు ఇక నుంచి తమ పిల్లల చదువులకు ఆర్థిక సమస్యనే లేకుండానే... ఉన్నత చదువులు చదువుకునే విధంగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి డీలరు ఫక్రుద్దీన్, మాజీ డీలర్ పక్కర్దీన్, టిడిపి నాయకులు వన్నూరుస్వామి, వన్నూరు, గురుస్వామి,లాలు, బాబావలి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బి.పప్పూరు గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ కోర్సులను యథావిధిగా కొనసాగించాలి

### - రాష్ట్ర సాంఘిక సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరి ఎంఎం నాయక్‌కు వినతి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా నార్పల మండలం బి.పప్పూరులో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి కొత్తగా ప్రవేశపెట్టిన ఐటిఐతో పాటు ఇంటర్మీడియెట్ కోర్సులను యథావిధిగా కొనసాగించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎంఎం నాయక్ ను మంగళవారం అమరావతిని ఆయన చాంబర్‌లో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.గంగాధర్, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురము జిల్లా అత్యంత కరువు ప్రాంతమని, ఈ జిల్లాలో దళితులు పేదరికంతో తమ పిల్లలను చదివించుకోలేక అంబేద్కర్ గురుకుల పాఠశాలలపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో పెద్దవడగూరు గురుకుల పాఠశాలల్లో అనేక సంవత్సరాలుగా ఇంటర్మీడియోట్ కోర్సు 160 సీట్లతో కొనసాగిస్తున్నారని, దాదాపు 160 మంది పేద విద్యార్థులకు



ఉచిత విద్య, వసతి, నాణ్యమైన భోజనం అందుతుందేదని, ప్రస్తుతం ఈ పాఠశాలలో ఐటిఐ కోర్సును పెట్టి... ఇంటర్మీడియెట్ కోర్సు తీసివేస్తే దాదాపు 160 మంది పేద విద్యార్థులు చదువులు నష్టపోతారని ప్రిన్సిపల్ సెక్రటరికి వివరించారు. కావున ఇంటర్మీడియెట్ కోర్సును యథావిధిగా కొనసాగించాలని వారు కోరారు. ఈ సమావేశంలో అప్పా కమిటి అనంతపురము జిల్లా అధ్యక్షులు బంగి ఓబులపతి, టిడిపి నాయకులు మారురు కదరయ్య, సాకే కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా వల్లెపు సోమశేఖర్



కదిరి టౌన్, మేజర్ న్యూస్:అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకుడిగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ ను తెలుగుదేశం పార్టీ నియమించింది. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. వల్లెపు సోమ శేఖర్ కు ప్రజా సమ స్యల పైన, రాజకీయ, సామాజిక అంశాలపై అవగాహన గుర్తింపు ఉండడంతో పార్టీ ఆయన ను పరిశీలకునిగా నియమించినట్లు తెలుస్తున్నది. నా నియామకానికి సహకరించిన టువంటి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, టిడిపి ఇన్చార్జ్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్



చెక్కులను మంగళవారం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో 10మంది లబ్దిదారులకు రూ .10లక్షల 85వేలు విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదవాళ్ల అనారోగ్యానికి గురైతే... ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రూ .2.50కోట్లకు పైగా ఇలాంటి సాయం అందించినట్లు తెలిపారు.

## శభాష్ సిఐ జగదీష్.

### బాలిక తప్పిపోయిన గంట వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించిన సిఐ జగదీష్
### జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేకంగా ప్రశంసలు

అనంతపురం మేజర్ న్యూస్: వివరాల్లోకెళ్తే నాల్గుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రుద్రంపేట పంచాయతీ సమీపంలో, అజయ్ ఘోష్ కాలనీ వద్ద 12 సంవత్సరాల బాలిక మోక్షిత కనపడకుండా పోవడంతో తండ్రి మహేష్ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన సిఐ జగదీష్ వేగంగా స్పందించారు వెంటనే టీములుగా విడిపోయిన సిఐ జగదీష్ బృందాలుగా ఏర్పడి ఉన్నతాధికారులకు సమాచారం అందించి నందమూరి నగర్ లో



బాలిక ఉన్నట్లు గుర్తించారు బాలికను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు బాలిక అదృశ్యమైన విషయాన్ని సిఐ జగదీష్ కి చెప్పడంతో ఆయన వెంటనే స్పందించి తన బాలికను తమకు అప్పగించడం పై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు .పోలీస్ స్టేషన్కు వస్తే సమస్యను ఇలా వేగంగా స్పందించడం పై తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు సిఐ జగదీష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సిఐ జగదీష్ ను ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# పొట్టన పెట్టుకున్నారు..

- అనారోగ్యంతో వస్తే వైద్యం అందించక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘోరం
- ఈనెల 13న దామాజీ పల్లికి చెందిన వ్యక్తి, 17న గుంతకల్లుకు చెందిన యువకుడు మృతి
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం ఇద్దరు ప్రాణాలు తీసింది
- అధికారులు పర్యవేక్షణ గాలికి వదిలేసారు..

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు వీడే ప్రసక్తి కనిపించడం లేదు. కనీసం పేద ప్రజల ప్రాణాలు పోతున్నాయి అన్న కనీస కనికరం లేని వైద్యులు ఉండడంతో పరిస్థితి రోజురోజుకు అత్యంత దౌర్భాగ్యంగా తయారైంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రులు తాము పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామని కేవలం ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు వ్యవహరిస్తున్నాయని అంశానికి సంబంధించి ఈ కథనాలే నిదర్శనం.




### 13న ఒకరు, 17న యువకుడు మృతి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సర్వ సదుపాయాలతో వైద్యం అందుతుందని ఎంతో ఆశగా వచ్చిన రోగులకు ఇక్కడ నిరాశ మిగులుతోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉంటే అధికారులు మాత్రం తమ తప్పిదం లేదంటూ చేతులు దులుపుకుంటున్నారు. ఈనెల 13వ తేదీన శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని సికేపల్లి మండలం దామాజిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి వైద్యం అందక మృతి చెందాడు. అతనిని ఈనెల 12 న వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు. అతను 13వ తేదీన సెప్టిక్ షాక్ తో మృతి చెందాడు. దీనికి ప్రధాన కారణం వైద్యులే అంటూ వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. 12న ఆసుపత్రికి చేరుకున్న అతనిని సెల్యులైటిస పేరుతో ఆసుపత్రిలో చేర్చారు. మరుసటి రోజు అతనికి శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు. దీంతో అతనికి ఎలాంటి ఆహారం అందించవద్దని సూచించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఎలాంటి ఆహారం తీసుకోకపోవడంతో అతని పరిస్థితి విషమించి సెప్టిక్ షాక్ కు గురై మృతి చెందాడు. శస్త్ర చికిత్స చేస్తామని గంటలు గడిపేసారే తప్ప అతనికి మాత్రం వైద్యం అందించలేదు. అతను చికిత్స పొందుతూ క్యాజువాలిటీలో తుది శ్వాస విడిచాడు.



గుంతకల్లు పట్టణానికి చెందిన చంద్రశేఖర్ అనే యువకుడు సోమవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రక్తహీనతతో చేరాడు. అతనికి రక్తం అవసరమని వైద్యులకు తెలిసిన, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న రక్తంతో అతనికి వైద్య సేవలు అందించాల్సి ఉండగా మంగళవారం సాయంత్రం వరకు ఎలాంటి వైద్యాన్ని అందించకుండా చేతులు దులుపుకున్నారు. దీంతో అతను మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. దీనికి పూర్తిస్థాయిలో అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమంటూ వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు.

### మృతి చెందిన వెంటనే హడావుడి..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందక మృతి చెందిన వారికి అక్కడి సిబ్బంది అందించే ఉచిత సలహా ఏమిటంటే ప్రస్తుతం వారికి ఎలాంటి సౌకర్యాలు అందవని వెంటనే మృతదేహాన్ని తీసుకువెళ్లాలని వారికి హడావుడిగా సమాధానం చెబుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేవలం తమ తప్పిదం ఎక్కడ బయట పడుతుందోనని భయంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వారికి ఉచితంగా మహాప్రస్థానం ద్వారా వారి ఇంటికి చేర్చాల్సిన నిబంధన ఉండగా కేవలం తమ తప్పిదంతో ఎక్కడ ఘర్షణ చోటు చేసుకుంటుందో అనే ముందస్తు చర్యలలో భాగంగా వారిని హడావుడి చేయడం అక్కడి నుంచి పంపించడం ఇక్కడి సిబ్బందికి వెన్నతో చేసిన విద్యగా మారిపోయింది.

### పర్యవేక్షణ గాలికి వదిలేశారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వివిధ విభాగాలకు సంబంధించిన ఉన్నతాధికారులు ఉన్న వారు కేవలం నామమాత్రపు వ్యవహారాలతో ఆసుపత్రిని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ప్రజా ప్రతినిధుల దగ్గర తమ పబ్బం గడుపుకునేందుకు వారికి తప్పుడు నివేదికలను అందిస్తూ కాలం గడిపేస్తున్నారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలోనే రోజువారిగా మృత్యువులు పెరుగుతున్నారంటూ విమర్శలు ఇల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చొరవతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## నిత్య సురభి ట్రస్ట్ ఔదార్యం..
## ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీల వితరణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలామురళి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీల వితరణ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ డాక్టర్ జి.హేమలత సమక్షంలో రూ.12 వేలు విలువచేసే కుర్చీలను ప్రభుత్వ ఆసుపత్రికి నిర్మలామురళి అందించారు. ఈ సందర్భంగా నిర్మలామురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు వాణిశ్రీ, బద్రీనాథ్ పెళ్లి రోజు, వాణిశ్రీ పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో 6 ప్లాస్టిక్ చైర్స్, 50 ప్లాస్టిక్ స్టూల్స్, ఒక బాక్స్ బిస్కెట్లు ఇవ్వడమైనదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి సుదూర ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వస్తుంటారని అలాంటి వారు ఆరోగ్య నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో ఉండాల్సి వచ్చినప్పుడు వారి సహాయకులకు ఈ కుర్చీలు కూర్చోవడానికి ఉపయోగపడతాయన్నారు. అలాగే వైద్య సిబ్బంది సమావేశాలు ఏర్పాటు చేసుకున్నప్పుడు అందరూ కలిసి కూర్చోవడానికి ఈ కుర్చీలు ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలను వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రికి ఏదో ఒక వస్తువు రూపంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చెయ్యాలి

- వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్:-స్థానిక పట్టణంలో ని ఎస్సీ బీసీ ఏ ఎస్ డబ్ల్యు కార్యాలయం ముందు పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎస్ సి ఏ ఎస్ డబ్ల్యూ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.దానితోపాటు నిత్యవసరాల ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండే విధంగా చూడాలని ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు కనుక వీరి సమస్యలన్నిటిని పరిష్కారం చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో హాస్టల్ విద్యార్థులను కలుపుకొని జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని విద్యార్థి సంఘం తరపున తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు పట్టణ నాయకులు భగత్, రాజు, నాగేంద్ర ,మహేంద్ర, విన్నీ, శేషు, అనుదీప్ ,రవి, రాజేష్, అశోక్, వినయ్, సాయి, నాని పాల్గొన్నారు.

## నేడు తెదేపా మండల, గ్రామ కమిటీల ఎంపిక



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మండల గ్రామ కమిటీల ఎంపిక ను నేడు బుధవారం నిర్వహించనున్నట్లు తెదేపా నాయకులు తెలి పారు. అందుకోసం మండలంలోని గ్రామ కమిటీ ఇన్చార్జులు, బూత్ కమిటీ లు, అనుబంధ కమిటీలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలతో పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకునిగా పార్టీ ప్రతిపాదించిన రొద్దం నరసింహులు అధ్యక్షతన అన్ని కమిటీ లను నేడు తేదీన బుధవారం ఉదయం 10 గంటలకు నల్లమాడలో మైలై రామచంద్ర ఇంటి వద్ద సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలో సర్పంచులు ఎంపీటీసీలు , సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్ లు స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , యానిమేటర్లు, మండల నాయకులు, కార్య కర్తలు, ప్రజలు అందరూహాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని తెదేపా నాయకులు కోరారు. ఈ సందర్భంగా నే పరిశీలకునికి దుశ్శాలువ కప్పి, పూల మాలలు వేసి నాయకులు ఘనంగా సన్మానించారు

## ఎమ్మెల్యేకు సమ్మె నోటీసులు అందించిన కార్మికులు

### సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం సిఐటియు నాయకుల స్పష్టీకరణ

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ఎమ్మెల్యే కి సమ్మె నోటీసును మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అందజేశారు. సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 20 తర్వాత నిరవధిక సమ్మె లోకి కార్మికులు అందరూ వెళుతున్న సందర్భంగా స్థానిక అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కి, వారి క్యాంపు కార్యాలయం దగ్గరికి వెళ్లి, అనంతపురం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు, నేడు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు, గోపాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 123 మున్సిపల్ నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో, సుమారు 13వేల మందికి పైగా పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అనేక రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేసినా కూడా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని, తప్పని పరిస్థితుల్లో సమ్మెకు పోతున్నామని ఈ సమ్మెకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మీ సమస్యలు అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతానని,



స్థానిక సమస్యలు కమిషనర్ తో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు, మల్లికార్జున, సంజీవరాయుడు, నగర అధ్యక్ష కార్యద ర్శులు, ఓబులపతి, మురళి, కోశాధికారి పోతులయ్య, కార్మికులు కిరణ్, వన్నప్ప, శివన్న, గోరే విజయ్, మధు, సుధాకర్, ఓబులపతి, మురళి నగర అధ్యక్ష కార్యదర్శులు మున్సిపల్ ఇంజనీరింగ్, వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులపై కేసులు అప్రజాస్వామికం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటనలో వేలాదిగా తరలివచ్చిన వైసీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలను అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేసి.. ఇప్పుడు 30 యాక్ట్ పేరుతో వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని మాజీ మంత్రి, వైసీపీ శింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే శైలజ నాథ్ విమర్శించారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్ జగన్ పర్యటనకు వేలాదిగా తరలివచ్చిన జనాలను చూసి... కూటమి ప్రభుత్వం... ఓర్వలేక... పోలీసులపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు విసిరారని, 30 యాక్ట్ అమల్లో ఉందని చెప్పి... పోలీస్ అధికారులపై ఒత్తిడి తెచ్చి వైసీపీకి నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టించిందని విమర్శించారు. 30 యాక్ట్ అమల్లో ఉందంటే.. ముందుగానే ఆ ప్రాంతంలో సంబంధిత తహసిల్దార్ టామ్ టామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, కానీ ప్రకాశం జిల్లాలో ఎక్కడ ఇది జరగలేదన్నారు. ప్రజా స్వామ్యంలో శాంతియుత నిరసన, ర్యాలీలు నిర్వహించడం స్వేచ్ఛ ఉందని, కానీ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామిక స్వేచ్ఛను పోలీసుల ద్వారా అణచి వేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా అరుణమ్మ

### – గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్‌గా నిర్మలా బాయి



అనంతపురం మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెం డెంట్ గా అరుణమ్మ నియమితు లయ్యారు. తిరుపతిలో నర్సింగ్ సూపరిం టెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆమెను సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ గా బదిలీ చేస్తూ మంగళవారం జూన్ బదిలీలలో కేటాయించారు. అనంతపు రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గ్రేడ్ 1 నర్సింగ్ సూపరిం టెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న నాగమణి ని తిరుపతి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి బదిలీ చేశారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గా నిర్మల బాయి ని నియమించారు. నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గా ఉన్న ఆమెను బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందించారు. ఆమె అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. తిరిగి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ గా బదిలీపై వచ్చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రాప్తాడు మేజర్ న్యూస్:నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో 10మంది లబ్దిదారులకు 10లక్షల 85వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదవాళ్లు అనారోగ్యానికి గురైతే... ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రూ . 2.50కోట్లకు పైగా ఇలాంటి సాయం అందిందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొత్తపల్లి నారాయణస్వామి , భోగినేపల్లి రాము , రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగుల బదిలీలు



అనంతపురం, మేజర్ న్యూస్: నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూమ్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని ఉద్యోగులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి నేతృత్వంలో మంగళవారం బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. ఇందులో భాగంగా ఎల్ డి కంప్యూటర్స్, ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ ఉద్యోగులకు బదిలీలు నిర్వహించామని ఆమె తెలిపారు. ఆయా సిహెచ్సి అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో ఉమ్మడి జిల్లాలోని ఐదేళ్ల సర్వీసును పూర్తి చేసుకున్న ఉద్యోగులకు తప్పనిసరిగా బదిలీలు నిర్వహించామని ఆమె తెలిపారు. మూడేళ్లు సర్వీసును పూర్తి చేసుకున్న సంబంధిత క్యాడర్కు చెందిన ఉద్యోగులకు రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ పై బదిలీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉత్తర్వుల మేరకు బదిలీల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకే ఆయా ప్రాంతాలకు సంబంధిత ఉద్యోగులను కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల చదువులతో కూడా రాజకీయాలు చేసిన వ్యక్తి.. సైకో జగన్ రెడ్డి

- పిల్లల బ్యాగుల మీద ఆయన ఫోటోలు ఎందుకు
- విద్యా మిత్ర పాఠశాల కిట్ పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- గతంలో పబ్లిసిటీ పిచ్చి.. ఇప్పుడు ప్రభుత్వంపై నిందలు వేసే కుట్రలు
- పిల్లలతో రాజకీయాలు చేయవద్దని హితవు పలికిన ఎమ్మెల్యే సునీత

రాప్తాడు మేజర్ న్యూస్ : పిల్లల చదువులతో కూడా రాజకీయాలు చేసిన ఒక సైకో లాంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలనందు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలు వేశారు అనంతరం తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుకను అందజేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పాఠశాలంటే దేవాలయాలలాంటివని ఇక్కడ కూడా గత ఐదేళ్లలో రాజకీయాలు చేశారన్నారు. విద్యార్థులకు అందించే స్కూల్ బ్యాగులు, బెల్టు ఇతర వాటిపై జగన్మోహన్ రెడ్డి ఫోటోలు వేసుకొని పబ్లిసిటీ చేసుకున్నారన్నారు. కానీ ఇప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహనీయులు ఫోటోలతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీలేదన్నారు. రాప్తాడు మండలంలోనే సుమారు 3వేల మందికి విద్యా మిత్ర కిట్లు అందజేసినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 36లక్షల మందికి విద్యా మిత్ర కిట్లు అందజేసేందుకు 950కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు.



అలాగే తల్లికి వందనం కింద రాప్తాడు మండలంలో 5వేల మందికి 6 కోట్ల 50 లక్షల రూపాయలు అందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 68లక్షల మందిని గుర్తించి 8వేల 8వందల కోట్లు మంజూరు చేశారన్నారు. తొలివిడత 55లక్షల మందికి7వేల 2వందల కోట్ల వరకు విడుదల చేసినట్లు వివరించారు. పేదల విద్య విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు కూడా చక్కగా చదువుకోవాలని సూచించారు. అయితే వైసిపి నాయకులు గతంలో చదువుల విషయంలో కూడా రాజకీయాలు చేశారని ఇప్పుడు ఓడిపోయాక కూడా వారికి బుద్ధి రావడం లేదన్నారు. ఎక్కడైనా ఏదైనా చిన్న సంఘటన జరిగితే దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు సర్పంచ్ సాకే తిరుపాల్, ఎంఈఓ మల్లికార్జున ,పాఠశాల చైర్మన్ లక్ష్మీదేవి , తెదేపా నాయకులు డిష్ వెంకటరాముడు, సర్పంచ్ ఉజినప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంక్షలతో అర్హులకు తల్లికి వందనంను దూరం చేసిన కూటమి ప్రభుత్వం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యార్థులందరికీ తల్లికి వందనం ఆంక్షలు లేకుండా అమలు చేయాలని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకానికి బీజం పడిందని, పథకాన్ని అర్హులైన వారందరికీ అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. పథకం పేరు మార్చి తల్లికి వందనమని మొదట రూ.18 వేలు ఇస్తామని, తర్వాత రూ .15 వేలు అని మాట మార్చారన్నారు.. తీరా రూ .13 వేలు మాత్రమే జమ చేస్తున్నారన్నారు.విద్యార్థుల రు. 2వేల రూపాయలు ప్రభుత్వ అకౌంట్లోకి మళ్ళించిందని దుయ్య బట్టారు. అనేకమందికి ఆంక్షలతో తల్లికి వందనాన్ని దూరం చేసిందని విమర్శించారు, ఆ ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. యుడైస్ ప్రకారం రాష్ట్రంలో 87,41,885 మంది విద్యార్థులున్నారని తెలిపారు. అందులో 30 లక్షల విద్యార్థులకు తల్లికి వందనం కూటమి ప్రభుత్వం ఎగొట్టిందన్నారు 67,27,164 ఇస్తున్నట్లు ప్రకటించి తీరా 54,94,703 మందికి మాత్రమేనని ఇచ్చినట్లు ప్రకటించారన్నారు. ప్రభుత్వం యుడైస్ విద్యార్థుల సంఖ్య ప్రకారం రూ .13,112 కోట్లు కేటాయించాలి, కానీ ఇచ్చినది రూ . 8,745 కోట్లు అన్నారు. అందులోనూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే



పీఎం శ్రీ స్కూళ్లకు పూర్తిగా తల్లికి వందనం ఇవ్వలేదన్నారు. అనంతపురం జిల్లాలో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు 4,13,160 మంది కాగా ఇందులో అనర్హులు మినహాయిస్తే లక్ష మందికి పైగా అర్హులను అనర్హుల జాబితాలోకి చేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఆరు త్రైమాసికాలుగా పెండింగ్లో ఉన్నాయన్నారు. రూ. 4200 కోట్లు,హాస్టల్ మెయింటెనెన్స్ రూ .2200 కోట్లు మొత్తంగా 6400 కోట్లు బకాయిలను తక్షణం విడుదల చేయాలన్నారు.గత ప్రభుత్వ ఫీజు బకాయిలను రూ .1863 కోట్లు వైయస్సార్సీపి ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేసారు.తక్షణం ఫీజు రియంబర్స్మెంట్,తల్లికి వందనం ఆంక్షలు లేకుండా అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ , జిల్లా కార్యదర్శి అశోక్,నితిన్ నగర ప్రధాన కార్యదర్శులు ఫయాజ్,రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గౌస్,బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో దోమల నివారణ చర్యలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలలో దోమల నివారణ మందును స్ప్రే చేయించినట్లు తరిమెల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది, తరిమెల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నివారణ చర్యలో భాగంగా దోమల మందు మెలాథియాన్ స్ప్రేయింగ్ చేయడం జరిగింది. శింగనమలలోని కేజీబీవీ పాఠశాల వసతి గృహం,బీసీ,ఎస్సీ బాలుర వసతి గృహాలలో దోమల మందు స్ప్రే చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య,



సూపర్వైజర్స్ శ్రీధర్ మూర్తి, అశ్వర్థ నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు రమణయ్య,శైలజ, కేజీబీవీ ఏస్ ఓ గీతారాణి సిబ్బంది, బీసీ హాస్టల్ వార్డెన్ నాగరాజు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామాంజనేయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఎక్స్చేంజ్ శాఖ పరిధిలో 3 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సిఐ బి. ఆర్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ మేరకు తాడిపత్రి ఎక్స్చేంజ్ శాఖ పరిధిలో ఉన్న 89,93,100 నంబర్లు గల మద్యం షాపులకు జూన్ 19 సాయంత్రం 5గం లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాసుదారులు జిల్లాలోని ఎక్స్చేంజ్ స్టేషన్ల పరిధిలో రెండు రక్షల రూపాయలు నాన్ రిఫండ్ సొమ్మును చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తుదారులకు జూన్ 21న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతులు షాపుల ఎంపిక జరుగుతుందని ఎక్స్చేంజ్ సిఐ బి.ఆర్ నాయుడు తెలిపారు.

## వ్యవసాయ అధికారిగా శంకర్ నాయక్ బాధ్యతల స్వీకారణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల వ్యవసాయాధికారిగా శంకర్ నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా క్రితంలో నల్లమాడ వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను గోరంట్లకు బదిలీ చేయడం జరిగింది. విధులలో చేరిన అనంతరం రైతు సేవ కేంద్రం సిబ్బందితో సమావేషమై మండలంలో ప్రస్తుతం వ్యవసాయ శాఖలో జరుగుతున్న పనుల గురించి తెలుసుకొన్నారు. అలాగే మండలంలో వ్యవసాయ శాఖ తరుపున రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో రైతుల కు అన్ని వసతులు కల్పించాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచనలు చేశారు. రైతులకు వ్యవసాయంలో పంటల పైన ఎటువంటి సందేహాలు మరియు సూచనలు, వ్యవసాయ పరికరాలు కావలెనన్న మండల వ్యవసాయ కార్యాలయంలో నిరంతరం అందుబాటులో వుంటానని తెలియజేశారు.

### కూటమి ప్రభుత్వానికి సంక్షేమం,
## అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి
### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ సందర్భం గా తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు తల్లికి వందనం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో అమలు చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం గ్రాండ్ సక్సెస్ కావడంతో వైసిపి వాళ్లకు కడుపులో మంట పడినట్టు ఉందనీ, కూటమి సంవత్సర పాలనలో సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు పథకాలు ఇప్పటికే అమలు చేసాం మరో రెండు పథకాలు అతి త్వరలో అమలు చేయడానికి కట్టుబడి ఉన్నాం మన్నారు. వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీ ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు పట్టింది. 200 రూపాయలు ఉన్న పింఛను రెండు వేలుకు పెంచింది చంద్రబాబు నాయుడే 3 వేల రూపాయలను 4వేల రూపాయలు చేసింది చంద్రబాబునాయుడు. దివ్యాంగులకు రూ.6000లు, మంచానికి పరిమితమైన వారికి రూ.150 00లు అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో వృద్ధులు, వికలాంగులు కుటుంబాలకు భారం కాదు, ఆధారమయ్యారు. సకాలంలో రైతులకు విత్తనా లు, ఎరువులు పంపిణీ చేస్తున్నాం. అలాగే ఈ నెల 20వ తేదీన రైతుల ఖాతాలలో రైతు భరోసా మొదటి విడత 7వేల రూపాయలు జమ చేస్తున్నాం. మన దేశంలోనే ఏ రాష్ట్రంలోని జరగనంత సంక్షేమం ఒక మన రాష్ట్రంలోనే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది. తల్లి కడుపులో ఉన్న బిడ్డ నుంచి పండు ముసలి వరకు మన కుటుంబంలో సంక్షేమం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, తెదేపా నాయకులు బండారు ఆనందు, డాక్టర్ పత్తి హిమబిందు, ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఎంఈఓ ప్రైవేటు స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కై విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) ని నిర్వీర్యం చేయడం జరుగుతున్నదని, ఇలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు మంగళవారం ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు డివిజన్ కమిటీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ ఆర్టిఈ చట్టం ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య, భాష్యం, నారాయణ, రోటరీ స్కూల్, రాఘవ, విశ్వ భారతి, మాంటిస్సోరి, సెయింట్ పీటర్ కార్పొరేట్, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ డబ్బులు ముందే చెల్లించాలని వేధించడం జరుగుతున్నది. విద్య హక్కు చట్టం (ఆర్ టి ఈ) కేంద్ర ప్రభుత్వం 2009లో తెచ్చిన ఈ చట్టం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీల పేదలకు వారి పిల్లలకు ప్రతి స్కూలులో ఒకటవ తరగతిలో 25% సీట్లను ఉచితంగా కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలుపుతూ జీవోలు ఇస్తున్న అధికారులు స్కూళ్ల యాజమాన్య ఒత్తులకు, అవినీతికి లొంగిపోయి ఆర్టిఈ చట్టాన్ని అమలు పరచకుండా ఉండడం జరుగుతున్నదన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఆర్టీఈ ద్వారా అడ్మిషన్ పొందిన వారితో ముందే 5000 రూపాయలు కట్టించుకొని రిసిప్టు కూడా ఇవ్వడం లేదు. రోటరీ స్కూల్ సిబ్బంది బిల్డింగ్ ఫీజు, అడ్మిషన్ ఫీజు కట్టాలని ఒత్తిడి చేయడం జరుగుతున్నది. శ్రీ చైతన్య స్కూల్ వారు అడ్మిషన్ పొందిన వారిని ఇప్పటివరకు స్కూల్లో చేర్పించుకోకుండా తర్వాత చూస్తామని తెలుపుతూ నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదన్నారు. గతంలో అడ్మిషన్లు పొందిన వారిని మీ అడ్మిషన్లు రద్దు అయినాయని తెలుపుతూ రాఘవ స్కూల్ యాజమాన్యం డబ్బులు కట్టించుకోవడం జరిగినది. ఈ విధంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు ఆర్టిఈ చట్టాన్ని ఇంత విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తున్న ఎంఈఓ తనకు ఏమి పట్టలేదని విధంగా వ్యవహరించడం బాధ్యత రాహిత్యమని తెలుపుతూ తెలుపుతున్నాము. వీరి మీద ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా తెలుపుతూ కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ఆర్.టి.ఈ చట్టం ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఫీజులను తీసుకోకుండా వారికి ఇబ్బందులు లేకుండా, ఆర్టిఈ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం మీద ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ వారి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ డివిజన్ కమిటీ సభ్యులు జిల్లా, సత్తార్, రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు నాయకులు రాందాస్ భాష జానయ్య పేరెంట్స్ నాగార్జున, మనోహర్, వలి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రులలో సేవలు మరింత మెరుగుపరచాలి





### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆస్పత్రులలో సేవలు మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రుల డాక్టర్లు, వైద్య మిత్రులు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీరు ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు వైద్యమిత్ర సహాయ సహకారాలు మీకు సంతృప్తికరంగా ఉన్నాయా, మీరు ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు ఎవరైనా మీ వద్ద నుండి డబ్బులు అడిగారా?, మీకు డా.ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఆస్పత్రి నందు చేరేటప్పుడు అడ్మిషన్ సాఫీగా జరిగిందా, లేదా, ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు ఆసుపత్రి వారి సేవలు మీరు సంతృప్తి చెందారా అనే అంశాల గురించి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఫీడ్బ్యాక్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. ఆయా ఆసుపత్రులలో అందిస్తున్న సేవలలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు వచ్చినా కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఉదయం ఒక ఆసుపత్రిని, మధ్యాహ్నము ఒక ఆసుపత్రిని పని దినాలలో రోజు రెండు ఆసుపత్రులను తనిఖీ చేయాలని డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ ని, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నుంచి పలు రకాల రిపోర్ట్స్ వస్తున్నాయని, వాటిల్లో సేవలందించడంలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి డాక్టర్లకు ఈ విషయం తెలియజేయాలని, దీని ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. మళ్లీ నెల రోజుల తర్వాత రిపోర్ట్ రావడం జరుగుతుందని, ఆ సమయానికి పరిస్థితిలో మార్పు రావాలన్నారు. పరిస్థితిలో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ డా.లక్ష్మణ్ ప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రుల డాక్టర్లు, వైద్య మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## 18వ తేదీన పాలీసెట్ 2025 వెబ్ కౌన్సిలింగ్ అవగాహన

### ప్రభుత్వ పాలిటెక్నిక్ క్ కళాశాల ప్రిన్సిపల్ కె అశ్రప్ అలీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న ముష్టూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 18వ తేదీ 10.30 గంటలకు పాలీసెట్ వెబ్ కౌన్సిలింగ్ పట్ల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే అశ్రప్ అలీ తెలిపారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ అశ్రప్ అలీ సంబంధిత వివరాలను విలేకరులకు వెల్లడించారు. డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు పాలిసెట్ కౌన్సిలింగ్ 21వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు చెప్పారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వై సురేష్ బాబు, జనరల్ సెక్షన్ విభాగాధిపతి వి నరసింహారెడ్డితో కలిసి ప్రిన్సిపల్ మాట్లాడుతూ



సదస్సుకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశించే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు ప్రక్రియ, ధ్రువపత్రాల పరిశీలన, ఆప్షన్ల నమోదు, ఆప్షనల్ రద్దు, ఆప్షనల్ మార్పు, సీట్ల కేటాయింపు విధానం, సెల్ఫ్ జాయినింగ్ రిపోర్ట్ ప్రక్రియను అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉచితంగా తెలియజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్విని యోగం చేసుకొని సదస్సుకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, తమకు ఆసక్తి కలిగిన కోర్సుల్లో ప్రవేశాలు పొందాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశ్రప్ అలీ తెలిపారు.




## పాలస్తీనాకు సంఘీభావంగా
# సిపిఎం ఆధ్వర్యంలో మానవహారం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి పాలస్తీనా దేశం పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో దాదాపు 60 వేల మంది పైగా పాలస్తీనియన్ లు మరణించారని, ఇందులో అత్యధిక మంది చిన్నారులు, మహిళలు ఉన్నారని తెలిపారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆస్పత్రులు, పాఠశాలలు ,శరణార్థుల కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నదని విమర్శించారు . ఇజ్రాయిల్ దేశం ఒక జాతిని సమూలంగా నాశనం చేసే విధంగా పాలస్తీనా పై దాడులు చేస్తున్నదని చిన్నపిల్లల పట్ల దాడులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులు, సామాజిక కార్యకర్తలు, మానతావాదులు ఖండిస్తున్న ఏమాత్రం లెక్క చేయడం లేదన్నారు. పాలస్తీనా దేశం మీద ఇజ్రాయిల్ చేస్తున్న దురాగతాలను భారత ప్రభుత్వం చూచి చూడనట్లు వ్యవరిస్తున్నదని విమర్శించారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరిని అవలంబిస్తున్నదని తెలిపారు. వలసవాద వ్యతిరేక సంఘీభావం, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతునిస్తూ భారత్ సుదీర్ఘ కాలంగా అనుసరిస్తూ వచ్చిన వలసవాద వ్యతిరేక, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతు ఇచ్చే విదేశాంగ విధానం నుండి వెనక్కు తగ్గడం సిగ్గుచేటని విమర్శించారు. భారతదేశం పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించి ఇజ్రాయిల్ కు సైనిక, భద్రతా సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజలు పాలసీ నాకు సంఘీభావంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెంకట్ నారాయణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, ఇర్ఫాన్ ,మసూద్ నగర్ కమిటీ సభ్యులు బాలకృష్ణ, రాజు, ఎన్టీఆర్ సీనా, లక్ష్మీనారాయణ ఎర్రి స్వామి ,ఇస్మాయిల్, ఆది, ఆజాం, రామలింగారెడ్డి, రామాంజనేయులు ,శంకర, మనీ, ఇజ్రాయిల్, ప్రసాద్, వలీ, సిద్దు, వెంకటేష్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం జాబితాను పరిశీలించిన కౌన్సిలర్లు



తాడిపత్రి మేజర్ న్యూస్:అనర్హుల జాబితాను తాడిపత్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లోని సచివాలయంలో మంగళవారం కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పరిశీలించారు. అధిక యూనిట్లు విద్యుత్ సమస్య ఉన్నవారు, వెయ్యి చదరపు గజాల ఇంటి స్థలం ఉన్నవారు, నాలుగు చిత్రాల వాహనం ఉన్నవారు సంబంధిత అధికారులను కలిసి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకురావాలని వారికి సూచించారు. అలాగే అర్హులు అయి ఉండి అనర్హత జాబితాలో ఉన్నవారు వెంటనే వారి సంబంధిత సర్టిఫికెట్ పరిశీలించి గ్రీవెన్స్ లో పెట్టి అర్హత జాబితాలో పొందుపరచాలని సచివాలయం సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### తల్లికి వందనం గ్రీవెన్స్ ను చెక్ చేస్తున్న కౌన్సిలర్ విజయ్ కుమార్

అలాగే పట్టణంలోని నందలపాడు-1 సచివాలయంలో కౌన్సిలర్ విజయ్ కుమార్ తల్లికి వందనం అనర్హత 52 మంది పిల్లల జాబితాను మంగళవారం గ్రీవెన్స్ లో పాల్గొని పరిశీలించారు. అనర్హులైన వారికి సంబంధిత సర్టిఫికెట్లు పరిశీలించి అర్హులుగా గుర్తించి ఎమ్మెల్యే, చైర్మన్ ఆదేశాల మేరకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని సచివాలయ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగరాజు నిజాయితీని అభినందించిన ఎంపీడీఓ
### వేరే ఇద్దరు విద్యార్థుల తల్లికి వందనం డబ్బులు వారి ఖాతాలోకి జమ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం జూలా కాలువ గ్రామానికి చెందిన మంచాల పెద్దక్క,మంచాల నాగరాజు దంపతు లు తమ నిజాయితీని చాటుకున్నారు. దీంతో నాగరాజు నిజాయితీని శింగనమల ఎంపీడీఓ భాస్కర్ రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న తల్లికి వందనం కార్యక్రమం వేరే ఇద్దరు విద్యార్థుల 26వేల నగదు తమ భార్య ఖాతాలోకి జమ అయిందని వారిని పిలిపిస్తే వారి అమౌంట్ వారికి ఇచ్చివేస్తామని వారు తెలియజేశారు. తప్పెట నంద కిశోర్ ,మంజుల వెంకట అభిలాష లకు చెందిన విద్యార్థుల తల్లికి వందనం అమౌంట్ మంచాల పెద్దక్క ఖాతాలోకి జమయిందని తెలిపారు. ఆ విద్యార్థుల అమౌంట్ వారికి అందించడానికి తాము సిద్దంగా వున్నామని తెలపడంతో అధికారులు వారిని అభినందించడం జరిగింది. తమ కుమారుడు ఎం. పెద్దిరాజు,కుమార్తె ఎం.చంద్రిక సంబంధించిన తల్లికి వందనం డబ్బులు జమ కావడంతో వారు కూటమి ప్రభుత్వంనకు కృతజతలు తెలియజేశారు.

# యోగా మన జీవితంలో ఒక భాగం కావాలి..

- యోగా చేస్తే ఎంత ఆరోగ్యంగా ఉంటారో పీఎం మోడీ , సీఎం చంద్రబాబు ప్రత్యక్ష నిదర్శనం
- యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద పార్క్ లో యోగా కార్యక్రమం




రాప్తాడు మేజర్ న్యూస్: ప్రతిరోజు యోగా చేస్తే ఎంత ఆరోగ్యంగా ఉంటారో చెప్పడానికి పీఎం మోడీ , సీఎం చంద్రబాబు నిలువెత్తు నిదర్శనమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళ వారం రాప్తాడు సమీపంలోని పండమేరు వెంకటర మణ స్వామి దేవస్థానం సమీపంలోని పార్క్ లో ఏర్పాటు చేసిన యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి యోగా చేశారు. యోగా మాస్టర్స్ సూచించిన విధంగా ఆసనాలు వేస్తూ... అందరిలో స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ యోగా అనేది మనిషికి ఎంత అవసరమో అందరూ తెలుసుకోవా లన్నారు. ఒక మనిషి యోగా చేస్తే ఎంత ఉత్సాహంగా ఉంటారన్నది... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూస్తే తెలుస్తుందన్నారు. ఆయన ఏడుపదుల వయసు దాటినా కూడా యువకుడిలా పనిచేస్తున్నారన్నారు. ఆయనలో ఎప్పుడూ అలసట మేము చూడలేదని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నార న్నారు. గత నెల 21వ తేది నుంచి ఈనెల 21వ తేది వరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నార న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించారని. ఈనెల 21న వైజాగ్ లో 5లక్షల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహించి వరల్డ్ రికార్డ్ సాధించేలా చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ కూడా పాల్గొంటున్నారని.. ఆరోజు నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగా అనేది అన్ని వయసుల వారికి చాలా అవసరమని.. యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగు తుందన్నారు. బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా.. తగ్గే అవకాశం ఉందన్నారు అందుకే ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాను.. అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఎంపీడీవో విజయలక్ష్మి, తాసిల్దార్ విజయకుమారి, ఎంఈఓ మల్లికార్జున , సర్పంచ్ సాకే తిరుపాల్ , సీఐ శ్రీ హర్ష, ఈ ఓ ఆర్ డి ఆనంద్ , వైద్యాధికారి శివకృష్ణ , తెదేపా నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్టా , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వర్ణక్క సాకే జయరాముడు , సాకే నారాయణస్వామి తదితర అధికారులు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఒకే విడతలో సాగు పెట్టుబడి అందివ్వాలి
### - అఖిలపక్ష నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రైతాంగ వ్యవసాయ సాగు పెట్టుబడి నిమిత్తం ప్రతి ఏటా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు ఒకేసారి అందించాలని మంగళవారం నిర్వహించిన స్థానిక విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. అతివృష్టి అనావృష్టి గిట్టుబాటు ధర లభించక సాగు ద్వారా ప్రతి ఏటా నష్టపోతున్న రైతాం గానికి, సాగు నిమిత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి మూడు విడుదలగా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నాయని, విడతల వారీగా అందుతున్న నిధుల వలన రైతుల అవసరాలు తీయడం లేదన్నారు. ఒకేసారి మొత్తం సొమ్ము అందించిన వ్యవ సాయ పనులకు ఉపయోగపడతాయి అన్నారు. కుటుంబం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్న దాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో భాగంగా ఈనెల 20వ తేదీన 7 వేల రూపాయలు విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మొత్తం సొమ్మును విడుదల చేసిన రైతులకు ఊరట లభిస్తుందన్నారు. తద్వారా ప్రభుత్వ ఆశయ సాధన నెరవేరుతుంది అన్నారు, ప్రభుత్వం విడుదలవారీగా అందిస్తున్న కొద్దిపాటి సొమ్ము ఏ దశలోనూ రైతులకు ఉపయోగపడటం లేదని ఒకే సారి అందించిన రైతుకు ఊరట కలుగుతుందన్నారు. రైతుల వ్యవసాయ పెట్టుబడి అవసరాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరాలోచించాలని, ప్రస్తుత ఖరీఫ్ సినిమాలో మొత్తం సమందించే లా చర్యలు చేపట్టాలన్నారు. గత ఖరీఫ్ సీజన్లో మండలాన్ని కరువు మండలం గా ప్రకటించిన రైతులకు ఎటువంటి లబ్ధి అందలేదన్నారు, ప్రతి ఏటా నష్టపోతున్న రైతాంగానికి ఊరట కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, టిడిపి రైతు సంఘం మండల నాయకులు వెంకటరమణ పాల్గొన్నారు.



## రూ.1కోటి51లక్షల నిధులతో అదనపు డైనింగ్ హాల్, భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ



### విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి

**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామం వద్ద గల ఖాజాపురం కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల నందు రూ. 1కోటి51లక్ష రూపాయల నిధులతో అదనపు డైనింగ్ హాల్ మరియు భవన నిర్మాణానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి ఎస్ సవిత భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా, వర్క్, నోటు పుస్తకాలు, యూనిఫాం, స్కూల్ బ్యాగ్ కిట్లను అందజేశారు. సందర్భంగా మంత్రి సవిత విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్, ఎస్ ఓ శిరీష, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, ఉమారఖాన్ సుబ్బారెడి,భాస్కర్ రెడ్డి, కన్నా రెడ్డి,మాజీ ఎంపీపీ నిమ్మల విద్యదరని, మాజీ జడ్పీటీసీ చందమూరి గోపాల్ రెడ్డి, వేణు, జయరామ్,నిడిమామిడి, మహేంద్ర, వెంకటేష్, ఋషభ, చాంద్ బాషా,బిజనసేన సంతోష్, సురేష్ తో పాటు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 23 :

## పొక్సో కేసులో నిందితుడి అరెస్టు
### రిమాండు తరలించిన సిఐ శ్రీకాంత్ యాదవ్.



అనంతపురం మేజర్ న్యూస్ : ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్ పేరుతో అమ్మాయిలను ఎరవేసి లైంగికంగా వాడుకుని వదిలేస్తున్న నిందితున్ని కటకటాల వెనక్కి పంపిన సిఐ శ్రీకాంత్ యాదవ్. కాటుగానపల్లెకి చెందిన రూప్ తేజ మూడు వారాల క్రితం ఒక బాలికను ఇన్స్టాగ్రామ్ లో ట్రాప్ చేసి వల పన్నాడు. మాయ మాటలు చెప్పి ఆ బాలికను లైంగికంగా వాడుకున్నాడు. ఈనెల 12న బాలికకు మాయ మాటలు చెప్పి అనంతపురం మెడికల్ కాలేజీ సమీపంలో తన వాహనంలో ఎక్కించుకొని అదృశ్యమయ్యాడు తమ బాలిక ఇంటికి రాకపోవడం చూసి బాలిక తల్లిదండ్రులు రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ యాదవ్ కు ఫిర్యాదు చేశారు. సిఐ శ్రీకాంత్ యాదవ్ టెక్నికల్గా ఆలోచించి బృందాలుగా ఏర్పడి నిందితున్ని నేడు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ... శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలతో పాటు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు 70 వ జన్మదిన వేడుకలను మంగళవారం మధ్యాహ్నం హిందూపురం ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో జర్నలిస్టులు శ్రీనివాసులు ను పూలమాలలు ,శ్యాలువా లతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జర్నలిస్టుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం రాత్రి పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు శ్రీనివాసులు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు వేణుగోపాల్, రీయాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10 సంవత్సరాలు విధులు నిర్వహించిన సిబ్బందికి సన్మానించి, నగదు బహుమతులు అందించారు. అనంతరం పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం ఒక ఆశయంతో పాఠశాలను స్థాపించడం జరిగిందన్నారు. నాటినుంచి నేటి వరకు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు సామాజిక సేవలో సైతం వారిని భాగ్యస్వాములు చేసి సమాజాభివృద్ధికి సైతం ఉపయోగపడే విధంగా మా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులు కోసం యోగా, వ్యాయామ, గేమ్స్, స్పోర్ట్స్ లో సైతం తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలకు అనుసందానంగా ట్రస్టును ఏర్పాటు చేసి మంచి మార్కులు సాధించిన వి ద్యార్థులకు ఉన్నత విద్యక తమ వంతు సహాకారం అందిస్తున్నామన్నారు. పాఠశాల వార్షికోత్సవం, పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు ఒకే రోజు కావడంతో ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా వేడుకలు జరిగేవి, అయితే పాఠశాల అభివృద్ధి పనులు జరుగుతున్న నేప ధ్యంలో పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యుల నడుమ కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు సందీ ప్, సెక్రటరీ నందకుమార్, స్కూల్ డైరెక్టర్ లు భారతి శ్రీనివాస్, సత్య, అడ్మినిస్ట్రేటీవ్ డైరెక్టర్ స్మిత కృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ నందిత సందీప్, ఎఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, సుపరిటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ నుండి కింద పడి వ్యక్తి మృతి

తాడిపత్రి మేజర్ న్యూస్:బైకు నుండి కింద పడి వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి మంగళవారం తెలిపారు. వివరాల మేరకు తాడిపత్రి నుండి ఆర్జాస్ ఫ్యాక్టరీకి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మార్గం మధ్యలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు తాడిపత్రి ప్రభుత్వ తరలించగా చికిత్స పొందుతూ కొంత సమయం తర్వాత మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడికి వివాహమై కుమారుడు, కూతురు సంతానం ఉన్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

# జాతీయ విద్యా పాలసీపై అవగాహన సదస్సు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలు మంగళవారం జాతీయ విద్యా పాలసీ 2020- ఎన్ సి ఆర్ ఎఫ్ పై ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా రాయలసీమ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య వై. నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య వై. నరసింహులు రాయలసీమ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి రీసోర్స్ పర్సన్ గా వచ్చి మాట్లాడుతూ ఎన్ ఈ పి 2020 జాతీయ విద్యా విధాన వ్యవస్థ లో జరుగుతున్న సమూల మార్పులు అభివృద్ధి గురించి మరియు సిలబస్ రూప కల్పనకు సంబంధించి పలు అంశాలు చర్చించారు. భవిష్యత్ లో విద్యా వ్యవస్థ లో రానున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు అనుసరించాల్సిన విధానాలను మరియు పద్ధతులను విపులంగా వివరించి, విద్యను మెరుగుపరచడానికి, విద్యార్థులకు మరింత సమగ్రమైన, బహుళ క్రమశిక్షణా విద్యను అందించడానికి , వారిలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, అధ్యాపకులతో ఇష్టా గోష్టి గా చర్చించారు.



ఈ సదస్సులో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ ఎన్ఈపి 20 20, ఎన్.సి.ఆర్.ఎఫ్ సాంకేతికతను ఉపయోగించి విద్యను మెరుగుపరచడకోసం, ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపరచడం, విద్యార్థులకు వారి అభిరుచులకు అనుగుణంగా కోర్సులు ఎంచుకునే సౌలభ్యాన్ని కల్పించాలని కోరారు. అదే విధంగా ఆచార్య వై. నరశింహులు ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తూ యూనివర్సిటీ, విద్యార్థుల పురోభివృద్ధికి ఎంతో తోడ్పాటు చేస్తామని, పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ప్రతి ఒక్క అధ్యాపకుడు శక్తి వంచన లేకుండా పని చేసి యూనివర్సిటీ ని అబివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రతి అధ్యాపకుడు శక్తి వంచన లేకుండా కృషి చేసినప్పుడే యూనివర్సిటీ అభివృద్ధి పథంలో నడిపించగలమని తెలిపారు. అలాగే మనకు ఈ రోజు ఆచార్య వై. నరశింహులు అందించిన విలువైన సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, అధ్యాపకులు అందరు ఈ సూచనలు పాటించి విశ్వవిద్యాలయం అబివృద్ధికి పాటు పడాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఎన్ఈపి 2020, ఎన్ సి ఆర్ ఎఫ్ జాతీయ విద్యా విధానంలో విద్యార్థులు వివిధ ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని పొందుపర్చుకోవాలని కోరుతూ.. ఆచార్య వై. నరశింహులు ఇచ్చిన సిలబస్ కు సంబంధించిన సూచనలు సలహాలను తూ.చా. తప్పకుండా అందరు పాటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య వై. నరశింహులు ని సన్మానిం చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, ఆచార్య పి. సుజాత, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య ఎ.పి. శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య ఆర్. భవాని, ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, ఆచార్య శంకర్ శేఖర్ రాజు, ఆచార్య కే.ఎఫ్. భారతి, ఆచార్య టి. నారాయణ రెడ్డి, డాక్టర్ ఎం. రామ శేఖర్ రెడ్డి, డాక్టర్ జి. మమత, డాక్టర్ ఎస్. అరుణ మస్తాని, పిఆర్ఓ డాక్టర్ బి. ఓం ప్రకాష్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జే. శ్రీనివాసులు, డాక్టర్ ఎం. అంకారావు , ఓటీపీ ఆర్ ఐ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. గోపీనాథ్ పాల్గొన్నారు.

# అంగన్వాడి కందిపప్పు మింగేశారు!

### - మంచి నూనె ప్యాకెట్ కు ఎలుక కొరికిందంట

### - విషయం తెలిసిన కూడా రెవిన్యూ కార్యదర్శి, ఆర్ఐ నిర్లక్ష్యం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామ దళిత కాలనీలోని రెండవ అంగన్వాడి కేంద్రం నందు ఉన్న అంగన్వాడి చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీడిత గ్రామీణ పేదరిక వర్గాలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో భాగంగా అందాల్సిన కందిపప్పు మింగేశారు. వంటకు వాడే మంచి నూనె అడగగా అందుకు సమానంగా ఎలుకలు కొరికాయంటూ బదులిచ్చారని ఈ విషయం ఎవరికీ చెప్పుకోవాలో తెలియక చెబితే మాకు ఇబ్బంది పెడతారు అంటూ అంగన్వాడి కార్యకర్త ఇబ్బంది పడుతోందని నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధికి సమాచారం. వివరాల్లోకెళితే మే నెలలో అందాల్సిన కందిపప్పు అందకపోవడంతో అంగన్వాడి కార్యకర్త అంగన్వాడీ పసిపిల్లలు మరియు బాలింతలు గర్భిణీ స్త్రీలకు అంగళ్ల ద్వారా నగదు చెల్లించి కందిపప్పు కొనుగోలు చేసి వారికి వండి పెడుతూ అంగన్వాడి కార్యకర్త చంద్రకళ తన ఉదారతను చాటుకొంది. కందిపప్పు స్వాహా లో కొంతమంది అత్యుత్సాహ స్వాహా నాయకుల ప్రమేయం ఏమైనా ఉందా అంటూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మే నెలలో అందాల్సిన కందిపప్పు మాకు అందలేదని స్థానిక రెవెన్యూ కార్యాలయం సిబ్బందికి ఈ విషయంపై స్థానిక రెవెన్యూ కార్యదర్శి




సత్యరత దృష్టికి మరియు ఆర్ఐ విన్సెంట్ పాల్ తీసుకెళ్లిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏది ఏమైనాప్పటికీ రెవిన్యూ అధికారులకు కందిపప్పు అందలేదని సమాచారం అందిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంగతే కాకుండా, అంగన్వాడీ కార్యకర్త ఆఫీసుల చుట్టూ ఒక 15 నుంచి 20 సార్లు తిరిగితే ఆ ఖర్చు భరించలేక, మళ్లీ ఆఫీసుల చుట్టూ రాకుండా అయిపోతారని కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి మళ్లీ ఇలాంటి ఘటన పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది.